


# సూర్య

నేటి దినపత్రిక
www.suryaa.com

వైఎస్ఆర్ కడప

శనివారం 29 నవంబర్ 2025

పేజీలు - 08


పొంచివున్న

## దిత్వా తుపాను



**జిల్లాల్లో భారీ వర్షాలకు అవకాశం**

కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్: కడప జిల్లాకు మరో తుఫాన్ ముప్పు పొంచి వుంది. శని, ఆది రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ మేరకు అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. నైరుతి బంగాళాఖాతం, ఆనుకుని ఉన్న శ్రీలంక తీరంలో 'దిత్వా' తుపాను ఉత్తర-వాయువ్య దిశగా నెమ్మదిగా కదులుతుందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ప్రస్తుతానికి ఇది పుదుచ్చేరికి 410 కి.మీ., చెన్నైకి 510 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉందన్నారు. తుపాన్ గడిచిన 6 గంటల్లో 3కి.మీ వేగంతో ..మిగతా 2పేజీలో

పులివెందుల అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ అధికారిణి

## జ్యోతి సస్పెన్షన్

- హాస్టళ్లలో అక్రమాలను సహించేది లేదు
- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- ఆమెకు సహకరించిన డీబీసీడబ్ల్యూవో అంజదేవి విధుల నుంచి రిలీవ్
- విజయవాడ హెడ్డాఫీసుకు రిపోర్టు చేయాలని ఆదేశం
- అక్రమాలు రుజువు కావడంతోనే చర్యలు : మంత్రి సవిత



కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ బీసీ హాస్టళ్లు, ఎంజేపీ బీసీ గురుకులాల నిర్వహణలో నిర్లక్ష్యం వహించినా, అక్రమాలకు పాల్పడినా సహించేది లేదని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత హెచ్చరించారు. అవినీతి ఆరోపణలు రుజువు కావడంతో కడప జిల్లా పులివెందుల అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ అధికారిణిని విధుల నుంచి సస్పెండ్ చేశామన్నారు. ఆమె అక్రమాలకు పరోక్షంగా సహకరించిన జిల్లా బీసీ సంక్షేమ శాఖాధికారిణిని హెడ్డాఫీసులో రిపోర్టు చేయాలని ఉత్తర్వుల్లో ఆదేశించినట్లు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం మంత్రి సవిత ఒక ప్రకటన విడుదల చేశారు. కడప జిల్లా పులివెందులకు చెందిన అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ అధికారిణి బి.జ్యోతిపై తీవ్రమైన ఆరోపణలు ..మిగతా 2పేజీలో

# కట్టుతప్పుతున్న ఖాకీ



కడప ప్రతినిధి- మేజర్‌న్యూస్

జిల్లాలో ఖాకీలు కట్టుతప్పుతున్నారు. వివాదస్పద ఆర్థిక అంశాల్లో తలదూర్చి రచ్చ చేస్తున్నారు. హెూంగార్డు మొదలు.. పోలీసు అధికారి వరకు అవినీతి సొమ్ముకు అలవాటిపడి పోలీస్ శాఖ పరువు బజారున పడేస్తున్నారు. మట్కా.. జూదం.. బెట్టింగ్.. సివిల్ పంచాయితీల్లో బెదిరింపులు ఇలా అన్నింటా తామై వ్యవహరిస్తున్నారు. ఉన్నతాధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారు. సెకండ్ ముంబయిగా పేరుగాంచిన ప్రొద్దుటూరులో పోలీస్ రాజ్యం సాగుతోంది. వ్యాపారులను.. బెట్టింగ్ నిర్వాహకులను తమ కనుసన్నల్లో పెట్టుకుని కొంత మంది పోలీసులు సాగిస్తున్న దందా అంతాఇంత కాదు. కొద్ది రోజుల క్రితం జరిగిన బంగారు వ్యాపారి తనకంటి శ్రీనివాసులు, వెంకటస్వామి కిడ్నాప్ వ్యవహారమే ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ.

ఖాకీ చొక్కాలను అడ్డుపెట్టుకుని కొంతమంది పోలీసులు ఎంతకు తెగించారో అర్థమవుతుంది. ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ సీఐపై శాఖపరమైన చర్యలు తీసుకున్నా అప్పటికే ఖాకీ పరువు గంగలో కలిసింది. వెలుగుచూడని ఈ తరహా ఘటనలు జిల్లాలో భారీగానే జరుగుతున్నాయి. కడప, ప్రొద్దుటూరులో ఏదోక సర్కిల్, పోలీస్ స్టేషన్‌లో ప్రతిరోజు నిత్యకృత్యంగా మారాయి. దీనికోసమే సర్కిల్స్‌లో పోస్టింగ్ కోసం ఇన్‌స్పెక్టర్లు పెద్ద ఎత్తున పైరవీలు చేస్తారన్నది బహిరంగ సత్యం.

ఇటీవలే ఎస్పీగా బాధ్యతలు తీసుకున్న ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో తనదైన శైలిలో దూసుకుపోతున్నారు. గంజాయి, మట్కా, బెట్టింగ్ వంటివాటిపై ఉక్కుపాదం మోపేందుకు ప్రయత్నిస్తున్నారు. డ్రోన్ కెమెరాల నిఘాను పెంచారు. అన్ని వర్గాల ప్రజలకు భద్రత కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. ఇటీవల డిజిటల్ అరెస్టు మోసాల కేసులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి సకాలంలో కేసులను చేధించేలా పోలీసులకు సూచనలు, సలహాలు మిగతా 2పేజీలో

- వివాదస్పద ఆర్థిక అంశాల్లో తలదూర్చుతున్న పోలీసులు
- బెదిరింపులు.. దౌర్జన్యాలు.. హింసాత్మక ఘటనలు..
- బెట్టింగ్.. మట్కా.. రియల్ పంచాయితీ పోలీస్ మార్క్
- ప్రొద్దుటూరులో మరింత శృతిమించిన వ్యవహారం
- తలనొప్పిగా మారిన బంగారు వ్యాపారి తనకంటి సోదరుల కిడ్నాప్
- సీఎం బాబు దృష్టికి తీసుకెళ్తానన్న ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి



అరటి రైతు

## కన్నీటి కష్టాలు

- అమ్ముకోలేక రైతులు విలవిల
- నష్టాల్లో అరటి రైతులు
- పెరుగుతున్న రసాయన ఎరువులు
- ప్రభుత్వం ఆదుకోవాలంటున్న రైతాంగం

లింగాల మండల వ్యాప్తంగా రైతులు ఎక్కువ మోతాదులో అరటని తాగు చేస్తుంటారు. దాదాపు మూడు నెలల నుండి అరటి వంట రైతులు అరటిపంట అమ్ముకోలేక రైతులు విలవిలలాడుతున్నారు. అరటి తోటలో అరటి కీ రేటు లేక వ్యాపారస్తులు రాక అరటికాయలు తోటలు నిండా మాగిపోతున్నాయి. మళ్లీ అరటి సాగు చేయాలన్న చేయలేని పరిస్థితి రైతాంగానిది.

లింగాల మేజర్‌న్యూస్: లింగాల మండల వ్యాప్తంగా రైతులు ఎక్కువ మోతాదులో అరటని తాగు చేస్తుంటారు. దాదాపు మూడు నెలల నుండి అరటి వంట రైతులు అరటిపంట అమ్ముకోలేక రైతులు విలవిలలాడుతున్నారు. అరటి తోటలో అరటి కీ రేటు లేక వ్యాపారస్తులు రాక అరటికాయలు తోటలు నిండా మాగిపోతున్నాయి. మళ్లీ అరటి సాగు చేయాలన్న చేయలేని పరిస్థితి రైతాంగం కానీ రైతుకు మాత్రం ఏదో ఒక పంట పెట్టాలి ఆదాయం తీసుకోవాలనే రైతుకు తపన అదే వ్యాపారస్తులు అయితే ఈ వ్యాపారం కాకపోతే ఇంకొక వ్యాపారం చేసి బతుకుతారు. కానీ రైతు మాత్రం ఆ భూమిని నమ్ముకునే బ్రతుకుతున్న రైతు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం రైతుకు ఒక భరోసా ఇచ్చి రైతులు ముందుకు నడిపించే బాధ్యత ప్రభుత్వానిదే అంటున్న రైతాంగం. రైతులు అరటి పంట సాగు ..మిగతా 2పేజీలో

వసంతపేట హైస్కూల్లో పిల్లలకు

## ఫుడ్‌పాయిజన్

- కందిబేడలలో వేసిన విషగుళికలతో వంట
- వంట ఏజెన్సీ నిర్వాహకుల నిర్వాకం
- విద్యార్థులను పరామర్శించిన డిఈఓ టిడిపి రాష్ట్ర కార్యదర్శి కొండారెడ్డి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు

2లో



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని వసంతపేట హైస్కూల్లో శుక్రవారం పిల్లలకు ఫుడ్ పాయిజన్ అయ్యింది. కందిబేడలలో

# అరటి రైతు కన్నీటి కష్టాలు

(మొదటి పేజీ తరువాయి)

చేయాలంటే ఒక ఎకరానికి దాదాపు 120000, నుండి 150000 వరకు ఖర్చు పెట్టాల్సి వస్తుంది. అరటి పంట సంవత్సరం పొడుగునా ఇంట్లో పిల్లలను పోషించినట్టు అరటిని సాగు చేయాలి కానీ సంవత్సరం నాడు ఆ పంట రైతుకు చేతికి వస్తుందో రాదో ఒక భయం అరటిపంట నెలకుఅరటిపంట కోతకు వచ్చిన టైంలో ఒక గాలి వచ్చినా రైతు ఎంతో భయాందోళనకు గురవుతాడు ఇలా ఎన్నో కష్టాలు రైతులకు గాలి వర్షానికి తప్పించుకుంటే ఆ పంట ఎంత రేటు ఉంటుందో రైతుకు తెలియదు కానీ రైతు మాత్రం ఏ రేటు ఉన్న ఆ పంట అమ్ముకోవాలితప్పదు. వ్యాపారస్తుడు మాత్రం ఏ రేటు ఉన్న అమ్ముకొని సొమ్ము చేసుకుంటాడు రైతు మాత్రం సంవత్సరం పొడుగునా ఎంతో కష్టపడి పంటను అమ్ముకుంటాడు అదే వ్యాపారస్తులు మాత్రం ఒక్క రోజులోనే రైతు పైన డబల్ రేటుతో సొమ్ము చేసుకుంటాడు బయట మాత్రం రైతే రాజు అని రైతుకు ఒక బిరుదు మాత్రం ఉంది. ఇది ఒక రైతు కన్నీటి గాథ. అరటికాయల ధర రూ.22 వేల నుండి రూ.2 వేలకు పడిపోయింది. రాష్ట్రంలో చాలా చోట్ల వేసిన పంటను రైతులు అరటి గెలలతో దున్నివేస్తున్నారు. మూడు నెలల నుండి అరటి రైతు కన్నీటి కష్టాల్లే కనపడుతున్నాయి.

**నష్టాల్లో అరటి రైతులు**

తియ్యని అరటి పండును పండిస్తున్న రైతుకు మాత్రం చేదు మిగులుతోంది. అరటి సాగు నష్టాలు రావడం వలన రైతులు పీకల్లోతు కష్టాల్లో కూరుకు పోతున్నారు.

**రసాయన ఎరువులు మాత్రం రేట్లు పెరుగుతున్నాయి**

రైతులకు పొటాష్, యూరియా, సూపర్, మిగతా డ్రిప్ ప్యాకెట్లు,ఇతర ఎరువుల ధరలు విపరీతంగా పెంచేశారు. పురుగు మందుల ధరలు దారుణంగా పెరిగిపోయాయి. అరటి చెట్టు పడిపోకుండా సపోర్టుగా కట్టే కర్రల ధరలు కూడా పెరిగిపోయాయి. ఉత్పత్తి ఖర్చులు రెట్టింపు అయ్యాయి. అరటి ధర మాత్రం పెరగడం లేదు. టన్ను అరటి కాయలకు రూ.12 ఓఓఓ నుండి 15000వేలు ధర ఇస్తే గట్టెక్కుతామని అరటి రైతులు మొర పెడుతున్నా ప్రభుత్వం వైపు నుండి స్పందన లేదు. వ్యాపారుల మోసాలు పెరిగిపోతున్నాయి. రాష్ట్రంలో పండిన అరటి తమిళనాడు, ఒరిస్సా తదితర రాష్ట్రాలకు ఎగుమతి అవుతున్నది. అరటిని వ్యాపారులు రైతుల వద్దకే వచ్చి కొనుగోలు చేస్తున్నారు. వ్యాపారులు చెప్పిందే ధరగా ఉంది. కనీస ధర నిర్ణయం జరగకపోవడం వలన వ్యాపారులు వారికి బాగా లాభాలు వచ్చే సమయంలో మాత్రమే రైతుకు కాస్త ధర ఇస్తున్నారు. మార్కెట్ అవసరాలకు మించి సరుకు ఉత్పత్తి జరిగిన సందర్భంలో ధర ఉండడం లేదు. రైతు నిల్వ పెట్టుకోవడానికి అవకాశం లేదు. పండగలు, పెళ్లిళ్లు వంటి సందర్భాలలోనే అరటి వినియోగం ఎక్కువగా ఉంటుంది.

కేరళ వంటి రాష్ట్రాల్లో అరటి చిప్స్ వంటివి తయారు చేస్తున్నారు. దీని ద్వారా వినియోగం ఎక్కువగా ఉంటుంది. అరటి ఎగుమతులు కోసం ఇతర దేశాలతో కేంద్ర ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుంటున్నది. అయినా రైతుకు కనీస ధర రావడం లేదు. ఎన్నో ఆశలతో సాగు చేస్తున్న రైతుకు మాత్రం కన్నీళ్లు మిగులుతున్నాయి. మన రాష్ట్ర ప్రభుత్వం విత్తనం నుండి విక్రయం వరకు అని రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసింది. మరి రాష్ట్రంలోనే అరటి రైతులకు భరోసా కల్పించలేకపోతున్నారు. తుఫాన్లు, ఈదురు గాలులు వంటి ప్రకృతి వైపరీత్యాల సందర్భంగా ఎక్కువగా నష్టపోయేది అరటి రైతులే. పంటల బీమా వంటి పథకాలు అరటి రైతుల దరిచేరడం లేదు. ఉద్యాన శాఖ ద్వారా సబ్సిడీలు ఇవ్వడంలేదు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నష్టపోతున్న అరటి రైతులను ఆదుకునేందుకు చర్యలు చేపట్టాలి. కనీస ధరలు ప్రకటించి రైతులను ఆదుకునే దిశగా చూడాలని రైతులు అంటున్నారు. ఉద్యాన శాఖ ద్వారా సబ్సిడీలు కూడా అందించాలని రైతాంగం కోరుతుంది.

# పులివెందుల అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ అధికారిణి జ్యోతి సస్పెన్షన్

(మొదటి పేజీ తరువాయి)

వెల్లువెత్తాయన్నారు. ఆ ఆరోపణల నేపథ్యంలో జాయింట్ డైరెక్టర్ తో విచారణ చేపట్టామన్నారు. ఆ విచారణలో జ్యోతిపై వచ్చిన ఆరోపణలు రుజువు కావడంతో, ఆమె విధుల నుంచి సస్పెండ్ చేయాలని ఆదేశించామన్నారు. ఆ ఆదేశాలకనుగుణంగా అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ అధికారిణి బి.జ్యోతిని సస్పెండ్ చేస్తూ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారన్నారు. జ్యోతి అక్రమాలను అడ్డుకట్ట వేయకుండా, పరోక్షంగా ఆమెకు సహకరించినట్లు జిల్లా బీసీ సంక్షేమ శాఖాధికారి అంజల దేవిని విధుల నుంచి రిలీవ్ చేస్తూ విజయవాడ హెడ్డాఫీసులో రిపోర్టు చేయాలని ఆదేశాలు ఇచ్చామన్నారు. తల్లిదండ్రుల స్థానంలో ఉండి బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన హాస్టల్ సిబ్బంది అక్రమాలకు పాల్పడడం బాధాకరమన్నారు.. ప్రభుత్వంపై నమ్మకంతో తల్లిదండ్రులు తమ బిడ్డలను హాస్టళ్లలో విడిచిపెట్టి వెలుతున్నారని, వారి నమ్మకాన్ని వమ్ము చేసేలా వ్యవహరించడం సరికాదన్నారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం బీసీ బిడ్డలకు ఆహార, ఆరోగ్య భద్రతతో కూడిన విద్య అందిస్తోందన్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తే ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి సవిత హెచ్చరించారు.

# కట్టుతప్పిన ఖాకీ!

(మొదటి పేజీ తరువాయి)

ఇస్తూ అడుగులేస్తున్నారు. మంచి ఫలితాలు వస్తున్నాయి. అయితే కొంత మంది పోలీస్ అధికారులు ఆయన లక్ష్యానికి తూట్లు పొడుస్తున్నారు. ఖాకీ చొక్కాలను అడ్డం పెట్టుకుని అక్రమ సంపాదనే పరమావధిగా వ్యవహరిస్తున్నారు. పోలీస్ శాఖ పరువు తీస్తున్నారు. ఉన్నతాధికారులకు మస్కా కొట్టి వ్యాపారులు, క్రికెట్ బెట్టింగ్, మట్కా నిర్వాహకులు వంటివారి నుంచి కోట్లు వసూలు చేస్తున్నారు. జిల్లా కేంద్రమైన కడపతో పాటు ప్రొద్దుటూరు ప్రధాన వాణిజ్య కేంద్రంగా కొనసాగుతోంది. సెకండ్ ముంబయిగా పిలుచుకునే ప్రొద్దుటూరులో బంగారు, వస్త్ర వ్యాపారం జోరుగా సాగుతోంది. నిత్యం కోట్లలో జీరో బిజినెస్ సాగుతుంటుంది. రియల్ ఎస్టేట్ వ్యాపారం కూడా రోజురోజుకు విస్తరిస్తోంది. దీన్ని అవకాశంగా చేసుకుని కొంత మంది పోలీస్ అధికారులు వ్యాపారులను బెదిరించి తమ పబ్బం గడుపుకుంటున్నారు. ప్రధానంగా బంగారు వ్యాపారులను టార్గెట్‌గా చేసుకుని.. టాక్స్ కట్టని బంగారు విక్రయాలు జరుగుతున్నాయని భయపెట్టి కోట్లు కొల్లగొడుతున్నారు. వారు మామూళ్ళు ఇవ్వకపోతే హింసాత్మక ఘటనలకు పాల్పడుతున్నారు. పోలీసులే ఇలా వ్యవహరిస్తుండటంతో వ్యాపారులు ఎవరికి చెప్పుకోలేక మౌనంగా వారికి సహకరిస్తూ వ్యాపారాలు సాగిస్తున్నారు. ఒక్కోసారి వ్యాపారుల మధ్య జరిగే వ్యాపారపోటీలోనూ పోలీసులు తలదూర్చి తమ వాటా దక్కేలా చేసుకుంటారు.

వారం రోజుల కిందట ప్రొద్దుటూరు పట్టణంలో జరిగిన తనకంటి శ్రీనివాసులు, తనికంటి వెంకటస్వామి కిడ్నాప్ జరిగింది. ఇది పట్టణంలో తీవ్ర సంచలనంగా మారింది. అయితే కిడ్నాప్ చేసింది పోలీసులేనని తర్వాత వెల్లడైంది. వ్యాపార లావాదేవీల్లో పోలీసులు జోక్యం చేసుకుని ఈ వ్యవహారానికి పాల్పడ్డారు. విజయవాడ అడిషనల్ ఎస్పీ అని చెప్పుకొని సిఐల ముందే తుపాకీ తీసి తన కంటి శ్రీనివాసులపై గురిపెట్టి బెదిరించిన వసంత్ ఎవరనేది అంతుచిక్కడం లేదు. ఈ ఘటనకు బాధ్యులైన ప్రొద్దుటూరు ఒన్‌టౌన్ సీఐ తిమ్మారెడ్డిని ఎస్పీ వీఆర్‌కు బదిలీ చేశారు. ఈ కేసు విచారణను డీఎస్పీ భావనకు అప్పగించారు. అయితే ఇక్కడ ఇటువంటి వ్యవహారాల్లో కేవలం సీఐ తిమ్మారెడ్డి ఒకరే తలదూర్చడం లేదు. మెజారిటీ పోలీసులు ఇదే బాటలో నడుస్తున్నారు.

**సీఎం దృష్టికి తీసుకెళ్లే యోచనలో ఎమ్మెల్యే వరద..**

అయితే ఈ కేసులో హింసాత్మకంగా, దుర్మార్గంగా వ్యవహరించిన సీఐతో పాటు ఇతర పోలీసులపై సరైన చర్యలు తీసుకోవడం లేదని స్థానిక ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ఆరోపిస్తున్నారు. అసలు ఎఎస్పీగా చెప్పుకుంటూ కీలకంగా వ్యవహరించిన వసంత్ ఎవరనే దానిపై తేల్చాలని ఆయన పట్టుపడుతున్నారు. అంతే కాకుండా ప్రొద్దుటూరులో కొంత మంది పోలీస్ అధికారుల వ్యవహార తీరుపై సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్ళేందుకు ఎమ్మెల్యే ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది.

**ప్రొద్దుటూరులో శృతిమించుతున్న ఖాకీల ఆగడాలు?..**

కీలక వాణిజ్య కేంద్రం ప్రొద్దుటూరులో కొంతమంది పోలీస్ అధికారులు, పోలీసుల ఆగడాలు శృతిమించుతున్నాయనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. క్రికెట్ బెట్టింగ్‌కు ఈ ప్రాంతం అడ్డాగా మారింది. స్థానిక రాజకీయ నేతలే బెట్టింగ్ నిర్వాహకులుగా కొనసాగుతున్నారు. ఈ బెట్టింగ్ భూతాన్ని అంతం చేయాలని గతంలో పని చేసిన ఎస్పీలు మొదలు ప్రస్తుత ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ వరకు అందరూ శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారు. కానీ, ఈ బెట్టింగ్ కొంతమంది పోలీసులతో పెనవేసుకుపోయింది. కానిస్టేబుల్లే నిర్వాహకులకు అండగా నిలిచి వ్యవహారాన్ని సాగిస్తున్నారు. కోట్లు వెనకేసుకుంటున్నారు. నిర్వాహకులు ఎవరు అనేది పోలీసులు అందరికి తెలుసు. కానీ చర్యలు ఉండవు. ఉన్నతాధికారులు ఒత్తిడుల సమయంలో ఒకరిద్దరిని బెట్టింగ్ నిర్వాహకుల అరెస్టులు చూపి తప్పించుకుంటున్నారు. ఫలితంగా ప్రధాన నిర్వాహకులు బెట్టింగ్‌ను యధేశ్చగా కొనసాగిస్తూనే ఉన్నారు. ఇక కడపలో మట్కా నిర్వాహకులతో పోలీసులు టచ్‌లోనే ఉన్నారు. కొంతమందికి నెలమామూళ్ళు చేరుతున్నాయి. ఉన్నతాధికారులు మాత్రం మట్కాను అంతమోందించేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఒక రియల్ గొడవల్లోనూ పోలీస్ అధికారుల పాత్ర లేదని చెప్పలేం. గతంలో ఒక సీఐ రియల్‌దందాల్లో పెద్ద ఎత్తున సంపాదించి విమర్శలు రావడంతో ఏకంగా జిల్లా వదిలి వెళ్ళాడు. ఇలా.. అక్రమ ఆర్థిక లావాదేవీల్లో, అసాంఘిక కార్యకలాపాల్లో కొంతమంది పోలీసుల పాత్ర ఉండటం ఆందోళన కలిగించే అంశం.

# వసంతపేట హైస్కూల్లో పిల్లలకు ఫుడ్‌పాయిజన్

(మొదటి పేజీ తరువాయి)

వేసిన విష గుళికలను వంట ఏజెన్సీ నిర్వాహకులు అలాగే వండటంతో ప్రమాదం చోటు చేసుకుంది. కాగా విషయం తెలుసుకున్న డిఈఓ షంషుద్దీన్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, వైస్ చైర్మన్లు పాతకోట బంగారు ముని రెడ్డి, ఖాజామోహిద్దీన్ పరామర్శించారు. వివరాల్లోకెళితే... ప్రొద్దుటూరు పట్టణంలోని వసంతపేట మున్సిపల్ హైస్కూల్‌లో మధ్యాహ్న భోజనం తినడం వల్ల పది మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. మధ్యాహ్న భోజనంలో పాఠశాలలో తయారు చేసిన అన్నం, పప్పును విద్యార్థులకు వడ్డించారు. అయితే కొద్దిసే పటికి పప్పు దుర్వాసన వస్తుందని, బాగాలేదని మొదట తిన్న కొంత మంది విద్యార్థులు చెప్పడంతో ఆ పప్పును వడ్డించకుండా పక్కన పెట్టేసి బయట నుంచి పప్పు తీసుకుని వచ్చి విద్యార్థులకు వడ్డించారు. మొదట పాఠశాలలో తయారు చేసిన పప్పును తిన్న పది మంది ఆరవ తరగతి విద్యార్థులకు కొద్దిసేపటికి కడుపు నొప్పి, వాంతులు అయ్యాయి. విద్యార్థులు కడుపునొప్పితో తీవ్ర ఇబ్బంది పడుతున్న విషయం బయటికి పోక్కకుండా ఉండేందుకు హెడ్మాస్టర్ గుర్రప్ప వారిని తన గదిలో కూర్చోబెట్టుకున్నాడు. మీడియాకు సమాచారం తెలియడంతో స్కూల్ వద్దకు వెళ్లగా అప్పటికప్పుడు ఆటోలో విద్యార్థులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విద్యార్థులకు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు.

**అస్వస్థతకు గురైన విద్యార్థులను పరామర్శించిన డీఈవో షంషుద్దీన్**

ప్రొద్దుటూరు వసంతపేట మున్సిపల్ హైస్కూల్లో 12 మంది విద్యార్థులు శుక్రవారం మధ్యాహ్న భోజనం తిని అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. వీరంతా ప్రొద్దుటూరు జిల్లా ప్రభుత్వ ఆసు పత్రిలో చికిత్స పొం దుతున్నారు. డీఈవో షంషుద్దీన్ చికిత్స పొం దుతున్న విద్యార్థులను పరామర్శించారు. వారి తల్లిదండ్రులతో మాట్లా డారు. డీఈవో ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి విద్యార్థుల పరిస్థితి ఎలా ఉందో అడిగి తెలుసుకున్నారు.



**విద్యార్థులను పరామర్శించిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి**

ప్రొద్దుటూరులోని వసంతపేట మునిసిపల్ హై స్కూల్‌లో మధ్యాహ్న భోజనం తిన్న విద్యా ర్థులు అస్వస్థతకుగురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను, వారి తల్లిదండ్రులను టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితి పై డాక్టర్ లతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బచ్చల ప్రతాప్, మాజీ కౌన్సిలర్ తలారి పుల్లయ్య పాల్గొన్నారు.

**విద్యార్థులకు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు పరామర్శ**

పట్టణంలోని వసంతపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం భోజనం వికటించి అనారోగ్యంతో ప్రొద్దుటూరు ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిన వెంటనే హాస్పిటల్ కు వెళ్లి విద్యార్థిని, విద్యార్థులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే, వైయస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అక్కడి డాక్టర్లతో మాట్లాడి పిల్లల ఆరోగ్య విషయం తెలుసుకుని అస్వస్థకు గురైన పిల్లలకు మెరుగైన వైద్యం అందించాలని, అంతేగాక పిల్లలందరికి రక్త పరీక్షలు చేసి, ఎటువంటి అనారోగ్యం లేదని నిర్ధారించిన తరువాతనే డిశ్చార్జ్ చేయాలని సూచించారు. తరువాత పిల్లలతో ఎంతో ఆప్యాయంగా మాట్లాడి వారి తల్లితండ్రులకు మనోధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షులు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి పాల్గొన్నారు.

# పొంచివున్న దిత్వా తుపాను

(మొదటి పేజీ తరువాయి)

కదిలిందని వెల్లడించారు. ఎల్లుండి తెల్లవారుజామునకు తీవ్రవాయుగుండంగా తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణకోస్తాంధ్ర తీరాలకు చేరుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. మంగళవారం వరకు మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లరాదని హెచ్చరించారు.దీని ప్రభావంతో శని, ఆదివారాలు దక్షిణకోస్తా, రాయలసీమ ప్రాంతంలో అక్కడక్కడ భారీ వర్షాలు, కొన్నిచోట్ల అతిభారీ వర్షాలు కురుస్తాయని తెలిపారు. 'దిత్వా' తుపాను ప్రభావం చూపే అవకాశం ఉన్న ప్రకాశం, నెల్లూరు, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామన్నారు. సహాయక చర్యల కోసం ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉంచామని ప్రఖర్ జైన్ తెలిపారు. దక్షిణకోస్తా తీరం వెంబడి గంటకు 50-70కిమీ వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని ప్రజలు చెట్ల క్రింద నిలబడరాదన్నారు. ప్రజలు అత్యవసర సహాయం కోసం విపత్తుల నిర్వహణ సంస్థలోని టోల్ ఫ్రీ నెంబర్లు 1070, 112, 18004250101 నెంబర్లు సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

**జిల్లాల్లో భారీ వర్షాలకు అవకాశం...**

రానున్న రెండు రోజులు వాతావరణ వివరాలు క్రింది విధంగా ఉండ నున్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వివరించారు. శని వారం చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలుబీ ప్రకాశం, నెల్లూరు, కడప, అన్నమయ్య జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. బాపట్ల, పల్నాడు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. ఆదివారం ప్రకాశం, నెల్లూరు, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, సత్యసాయి జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వెల్లడించారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రావీణ్యం పొందాలి



**మైలవరం, మేజర్‌న్యూస్:** విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రావీణ్యం పొందాలని ఎస్ఐ శ్యాంసుందర్ రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని దొమ్మర నంద్యాల గవర్నమెంట్ హైస్కూల్లో మహిళలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు చట్టాల పైన అవగాహన కలిగి ఉండాలన్నారు. సైబర్ నేరాల పైన ప్రముతంగా ఉండాలన్నారు. చిన్న పిల్లలపై జరుగుతున్న అత్యాచారాల పైన ఎప్పటికప్పుడు అప్రమత్తంగా మెలగాలని విపత్కర సమయాలలో తమ చరవాణిలో శక్తి యాప్ మరియు 100, 112 వంటి అత్యవసర నెంబర్లను అందుబాటులో ఉంచుకొని అత్యవసర సమయాలలో వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తలమంచి పట్నం చెరువు ఆక్రమణను అడ్డుకోండి

**పెద్దముడియం, మేజర్‌న్యూస్ :** తల మంచి పట్నం గ్రామ రైతు సుమంత్ బాబు గ్రామంలో ఉన్న పిన్నయ్య చెరువు ఆక్రమణకు గురవుతోందని అడ్డుకోవాలని ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా జిల్లా కలెక్టర్ ను కోరినట్లు సుమంత్ బాబు విలేఖరులకు తెలిపారు. చెరువు ఆక్రమణ విషయంపై స్పందించిన జిల్లా కలెక్టర్ సమస్యను పరిష్కరించాలని జిల్లా నీటి పారుదల శాఖ పర్యవేక్షణ అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు.చెరువు ఆక్రమణను అడ్డుకోకపోతే భవిష్యత్తులో పిన్నయ్య చెరువు కనుమరుగవుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తూ, నిర్లక్ష్యం వహించకుండా వెంటనే సర్వే చేసి సరిహద్దులు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

## ఆన్‌లైన్ జూదాలపట్ల జాగ్రత..!

**పెద్దముడియం, మేజర్‌న్యూస్ :** పెరుగుతున్న టెక్నాలజీని ఆసరాగా చేసుకొని బెట్టింగ్ మాఫియా రోజు రోజుకు పెద్దముడియం మండల పరిధిలో బలపడుతుంది. ప్రభుత్వం బెట్టింగ్ యాప్ లపై నిషేధం విధించినా రోజుకొక పేరుతో యాప్‌లను సృష్టించి జీవితాలను అగాధంలోకి నెట్టేస్తుంది. యువతనే టార్గెట్ చేస్తూ సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా ప్రచారం నిర్వహిస్తూ రూ.కోట్ల దందా చేసి జీవితాలను అగాధంలోకి నెట్టి వేస్తున్నారు. ఈజీ మనీ కోసం ఆశపడే యువత సైతం ఈ ఉచ్చులో చిక్కుకుని తమ విలువైన జీవితాలను అర్ధాంతరంగా ముగిస్తున్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి



**కొండాపురం, మేజర్‌న్యూస్:** ఈ దినం కొండాపురం గ్రామంలో స్థానిక కార్యాలయం లో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అలుపెరగని పోరాటం చేసిన సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే గారి వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళి, ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి యం. మనోహర్ బాబు మాట్లాడుతూ మహాత్మా జ్యోతి రావు పూలే ఈయన అణగారిన వర్గాల కోసం అంటరానితనం తాండవం ఆడుతున్న ఆ రోజుల్లో కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం చేయడం జరిగింది. కుల వ్యవస్థను వ్యతిరేకిస్తూ గులాంగిరి అనే గ్రంధాన్ని కూడా రచించడం జరిగింది. గాంధీజీ కంటే ముందే మహాత్మ అని గౌరవించబడ్డాడు. సత్యశోధక్ సమాజాన్ని1873 సెప్టెంబర్ 24న స్థాపించాడు. 1853లో వితంతు మహిళల అనాధ శిశువుల కోసం సేవాసదనం ప్రారంభించాడు. 1848లో బాలికల కోసం భారతదేశంలో తొలి బాలికల పాఠశాలను ప్రారంభించారు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో మంచి పనులు, అవసరమైన చోట కుల వ్యవస్థ పోరాటాలు, అటువంటి సామాజిక సంఘసంస్కర్తకు ఇదే మా విప్లవ జోహార్లు జోహార్లు. ఏఐటియుసి మండల అధ్యక్షులు టి సుబ్బారావు డాక్టర్ ప్రభాకర్ రావు శివారెడ్డి కే రామచంద్రయ్య వెంకటనారాయణ పి నారాయణస్వామి కే బాలన్న ఒడుగూరు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ ఫీల్డ్ హైవేకి భూములు పోయిన రైతుల పంటను కాపాడాలి

**రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎంవి.సుబ్బారెడ్డి**



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్ :** గ్రీన్ ఫీల్డ్ హైవే కి భూములు పోయిన రైతుల పంటను కాపాడాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎన్ వి సుబ్బారెడ్డి అన్నారు. శుక్రవారం తహసిల్దార్ శోభన్ బాబుకు ఓ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మండల పరిధిలోని తిప్పులూరు గ్రామం లో గ్రీన్ ఫీల్డ్ హైవేకి భూములు కోల్పోయిన రైతులు తమ పొలాల్లో రింగురోడ్డు కు సంబంధించిన పనులను ఆలస్యంగా మొదలవుతాయని రైతులు 30 నుండి 40 ఎకరాలలో రైతులు శనగ పంటను సాగు చేశారు. తమ పొలాలకు నష్టపరిహారం అందించినప్పటికీ రింగురోడ్డు పనులు ఆలస్యంగా అవుతాయని అనధికారికంగా చెప్పడం ద్వారా రైతులు పంటను సాగు చేసుకున్నారు. తీరా ఇప్పుడు పంట పొలాల్లో పంట నష్టం చేసి పనులు చేస్తామని అధికారులు చెబుతుండటంతో రైతులు దిక్కుతోచని పరిస్థితులలో ఉన్నారు. ఎకరాకు 15 నుండి 20 వేల వరకు ఖర్చుపెట్టి పంటలను సాగు చేసుకున్నారు. పంట పొలాలు నష్టం కలిగే విధంగా గ్రీన్ ఫీల్డ్ హైవే అధికారులు కాంట్రాక్టర్లు వ్యవహరించడానికి పూనుకోవడం దురదృష్టకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కన్వీనర్ చిన్నపరెడ్డి, దయాకర్ రెడ్డి, రైతులు ఓబుల్ రెడ్డి, రమణారెడ్డి, వెంకట శివుడు ,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెలకు నీలి నాలుక వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**మైలవరం, మేజర్‌న్యూస్::** గొర్రెలకు వ్యాపించే గాలికుంటు వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలని పశుసంవర్ధక శాఖ ఏడి అమర్నాథ్ రెడ్డి గొర్రెల కాపరులకు సూచించారు. గ్రామంలో గొర్రెలకు నీలి నాలుక వ్యాధి సోకకుండా పశుసంవర్ధక శాఖ సిబ్బంది పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ పశు వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించి గొర్రెలకు వ్యాధి నివారణకు టీకాలను స్వయంగా వేశారు. గొర్రెలకు జబ్బులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, సలహాలు సూచనలు ఇచ్చారు.

## బాధిత కుటుంబానికి బీమా చెక్కు అందజేత



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్:** వీరపునాయుని పల్లె మండలం గంగిరెడ్డి పల్లె గ్రామానికి చెందిన ఎల్ .శంకర్ ప్రధానమంత్రి జీవన జ్యోతి భీమా యోజన, పర్సనల్ యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ బ్యాంకులో ఖాతా కలిగి ఉన్నారు. ఈ మధ్య జరిగిన ప్రమాదంలో ఆయన చనిపోయారు. శుక్రవారం స్థానిక స్టేట్ బ్యాంక్ లో బ్యాంక్ మేనేజర్ రామారావు మృతి చెందిన శంకర్ భార్య అయినా అమ్ములు కు రూ.24 లక్షలు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ రామారావు మాట్లాడుతూ ప్రతి బ్యాంకు ఖాతాదారులు ప్రధానమంత్రి జీవనజ్యోతి యోజన పథకంలో చేరాలని సూచించారు ఆపద సమయంలో భీమా కుటుంబానికి ధీమాగా ఉంటుందన్నారు.

**-ఆన్ క్లెయిమ్ డిపాజిట్ పై అవగాహన కార్యక్రమం**

స్థానిక స్టేట్ బ్యాంకులో ఖాతాదారులకు ఆన్ క్లెయిమ్ డిపాజిట్ లపై బ్యాంకు మేనేజర్ రామారావు వినియోగదారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాల పైబడి ఏవైనా డిపాజిట్లు ఉంటే వాటిని ఇప్పుడు వారి వారసులు తీసుకోవడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అవకాశం కల్పించిందని ఆయన తెలిపారు. అందుకు సంబంధించిన ఫ్యామిలీ సర్టిఫికెట్ ఆధార్ కార్డు వారి పూర్తి వివరాలు తీసుకొని ఒక లేఖ పూర్వకంగా బ్యాంకును సంప్రదించగలిగితే ఆర్బిఐ ద్వారా ఏదైతే డిపాజిట్ ఉంటుందో ఆ డిపాజిట్ ను తిరిగి వారి కుటుంబ సభ్యులు పొందడానికి అవకాశం ఆర్బిఐ కలిపించిందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుంట్ల సీఎఫ్ఎల్ కౌన్సిలర్స్ గోవర్ధన్, రూప లతోపాటు బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## ఈనెల 30న టేకురుపేటలో జరిగే రైతు మహాసభ సదస్సు జయప్రదం చేయాలి

**నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి**
**ఏపీ రైతు సంఘం డిమాండ్**



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల రైతుసంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో చెర్లోపల్లిలో ముంపునకు గురైన 12 వందల ఎకరాలు రైతులకు శ్వాశ్విత నష్టపరిహారం కల్పించాలని రైతు సంఘం ఆధ్వర్యంలో పోరుమామిళ్ల మండలంలోని టేకూరుపేటలో ఈనెల 30న జరిగే రైతు మహా సదస్సును జయప్రదం చేయాలని ఆటో జాత ప్రారంభించారు. పోరుమామిళ్ల మండలంలోని కొండుగారిపల్లె, తిరువెంగళాపురం, కొత్తూరు, టేకూరు, టేకురుపేట, సూరిసిద్దుపల్లె, కొట్టాలపల్లె, తిమ్మారెడ్డి పల్లె, తోకలపల్లె, కవలకుంట్ల, దాసరి పల్లె, దుగ్గాయిపల్లె, కొర్రపాటి పల్లె, కట్టికిందపల్లె, దుమ్మనపల్లె, చెర్లోపల్లె పరిసర గ్రామాలు మరియు రాసాయిపేట చిన్నరసాల పెద్దసాల రైతులకు పంట నష్టాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా పోరుమామిళ్ల రైతు సంఘం మండల కార్యదర్శి యన్ భైరవప్రసాదు మాట్లాడుతూ రైతులు గత సంవత్సరాలుగా వరదలు వస్తే వరదల్లో వందల ఎకరాలు మునిగిపోయి పంట నష్టాలతో అల్లాడుతున్నను ఏ ప్రభుత్వాలు పట్టించుకోలేదని వారు ఆవేదన వ్యక్తపరిచారు .నష్టపోయిన రైతుకు ఎకరా పొలానికి 40వేలనుంచి 45వేల రూపాయల వరకు ప్రభుత్వం వెంటనే నష్ట పరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతులు కల్లూరు రమణారెడ్డి పోలయ్య గురయ్యా చిన్నయ్య రాజు ఓబులయ్య తదితర రైతులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల గడువు మరో రెండు నెలలు పొడిగింపు

**కడప ప్రతినిధి-మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల గడువు ముగుస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితిని మరో రెండు నెలలు పాటు డిసెంబర్ 01.2025 నుండి జనవరి 31, 2026 వరకు లేదా కొత్త కార్డులు జారీ ప్రక్రియ చేయడం గాని ఏది ముందు జరిగితే అప్పటివరకు పొడిగింపు ఉత్తర్వులు జారీచేసినట్లు సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కే.ఎస్. విశ్వనాథన్ ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం నవంబర్, 30 నాటికి అక్రిడిటేషన్ కార్డులు కలిగి పని చేయు చున్న పాత్రికేయులకు మాత్రమే మరో రెండు నెలలు పాటు డిసెంబర్ 01.2025 నుండి జనవరి 31,2026 వరకు ఈ పొడిగింపు సౌకర్యం వర్తిస్తుందని సమాచార పౌర సంబం ధాల శాఖ సంచాలకులు తెలియజేశారు.

## రాజధాని పేరుతో అప్పుల కుప్ప చేయొద్దు!

**పేరుకే డబుల్ ఇంజన్, ఆచరణలో ట్రబుల్ ఇంజన్**



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** రాజధాని పేరుతో రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేయవద్దని ఏపి సిఎం చంద్రబాబు ను ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్.తులసిరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గడిచిన 11 ఏళ్ల మోడీ పాలనలో విభజన హామీల అమలు ఊసే లేకపోవడం దురదృష్టకరమని, కేవలం రూ.1500 కోట్లు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నట్లు ధ్వజమెత్తారు. రాజధాని నిర్మాణానికి కేంద్ర గ్రాంట్ కింద నిధులు తెప్పించడంలో చంద్రబాబు, జగన్ ప్రభుత్వాలు పూర్తి వైఫల్యం చెందాయన్నారు. పేరుకే డబుల్ ఇంజన్, ఆచరణలో ట్రబుల్ ఇంజన్ గా కూటమి ప్రభుత్వం తయారైందన్నారు. చంద్రబాబు నైతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాజధాని నిర్మాణానికి ఇప్పటికే రూ.31 వేల కోట్లు అప్పు చేసిందన్నారు. ఇది చాలక మరో రూ.32.5 వేల కోట్లు అప్పు చేసేందుకు సిద్ధమైందని చెప్పారు. రాజధాని అమరావతి ప్రాజెక్ట్ సెల్ఫ్ ఫైనాన్సింగ్ అని సిఎం చంద్రబాబు అనేక సందర్భాల్లో చెప్పారన్నారు. గత వైకాపా ప్రభుత్వం శక్తికీ మించి అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేసిందని, తాము అధికారంలోకి వస్తే రాష్ట్రాన్ని అప్పుల పాలు చేయమని టిడిపితో సహా కూటమి పార్టీలు ఎన్నికల సందర్భంగా ప్రజలకు చెప్పినట్లు తెలిపారు. కానీ ప్రస్తుతం ఆల్ టైం రికార్డ్ స్థాయిలో అప్పులు చేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సాయం, సెల్ఫ్ ఫైనాన్సింగ్ విధానంతో రాజధానిని పూర్తి చేయాలని తులసిరెడ్డి అన్నారు.

# గ్రామ-వార్డు కమిటీల నియామకంపై అవగాహన సమావేశం



**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** కమలాపురం నియోజకవర్గం చింతకొమ్మదిన్నె మండలంలోని గ్రామ, మునిసిపల్ వార్డు కమిటీల నియామక అవగాహన సమావేశం చింతకొమ్మదిన్నె మండలం ఊటుకూరు దగ్గర రాజారాణి ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు పి. రవీంద్రనాథ్ రెడ్డి, కమలాపురం నియోజకవర్గ ఇన్‌చార్జ్ నరేన్ రామానుజుల రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.నాయకులు మాట్లాడుతూ పార్టీ బలోపేతం చేసేందుకు గ్రామ స్థాయిలో కమిటీల ఏర్పాటు కీలకమని, ప్రతి కార్యకర్త ప్రజల మధ్యకు వెళ్లి పార్టీ సిద్ధాంతాలను చేరవేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో కమిటీ నియామకంపై వివరణాత్మకంగా చర్చించడంతో పాటు భవిష్యత్ కార్యక్రమాలపై సూచనలు అందించారు. సమావేశంలో రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రటరీ వజ్రా భాస్కర్ రెడ్డి, రాష్ట్ర సీఈసీ సభ్యులు మల్లికార్జున రెడ్డి, నియోజకవర్గ అబ్జర్వర్ రెడ్యమ్ వెంకటసుబ్బా రెడ్డి పాల్గొని నాయకులు, కార్యకర్తలకు మార్గనిర్దేశం చేశారు. నియోజకవర్గానికి చెందిన ఆరు మండలాల మండల అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

# ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలి

## సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య



**పులివెందుల మేజర్‌న్యూస్ :** నగరిగుట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని యర్రంరెడ్డిపల్లె లో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య ఆధ్వర్యంలో శుక్రవారం రోజున "ఫ్రైడే - డ్రైడే" కార్యక్రమం మరియు సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమము నిర్వహించడమైనది.ఈ సందర్భంగా ప్రజలకు మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా వంటి వ్యాధులు ఎలా వ్యాపిస్తాయి, వాటి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు, డ్రైడే పాటించే విధానం గురించి తెలియజేస్తూ మన ఇంటి లోపల, బయట నిల్వ ఉన్న నీటిలో దోమ గ్రుడ్డు పెట్టును. దోమ గుడ్డు నుండి లార్వా, లార్వా నుండి దోమగా మారుటకు పది రోజులు సమయం పట్టును. లార్వా దోమగా మారకముందే నీరు నిల్వ ఉంచిన తొట్లు, బానలు, డ్రమ్ములు మొదలగు వాటి నుండి నీటిని పారబోసి వాటిని టెంకాయ పీచుతో బాగా శుభ్రపరిచి బాగా ఆరబెట్టవలెను. బాగా ఆరబెట్టిన తరువాత నీటిని నింపుకొనవలెను. అలా చేయడం వలన లార్వా దశలోనే దోమల్ని నాశనం చేయవచ్చును. ఇది ఖర్చు లేని విధానమే సులభముగా చేసుకొనవచ్చును. ఎలాంటి రసాయనాలు వాడము కాబట్టి వాతావరణ కలుషితం ఉండదు. ఊర్లో అందరూ ఒకే రోజు డ్రైడే ని పాటించడం వలన దోమ కాటు వల్ల వచ్చే వ్యాధులను సమర్థవంతంగా అరికట్టవచ్చును అని రాత్రి పూట తప్పని సరిగా దోమతెరాలు వాడాలి అని సిద్దయ్య తెలియజేశారు. ఈ కార్యక్రమములో ఆరోగ్య కార్యకర్తలు శేషగిరి నాయక్, ప్రశాంతి ఆశా నాగేశ్వరీ పాల్గొన్నారు.

# 34 డివిజన్ లో మన కడప-స్వచ్ఛ కడప



కడప రూరల్ మేజర్‌న్యూస్: నగరంలోని 34 వ డివిజన్లో ఏకే ఫంక్షన్ హాల్ పరిధిలో మన కడప-స్వచ్ఛ కడప కార్యక్రమాన్ని శుక్రవారం ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి సంబంధిత అధికారులతో కలిసి నిర్వహించారు. చెత్త నిర్వహణ, శుభ్రత, డ్రైనేజీ పౌర సౌకర్యాలపై అధికారులు తీసుకుంటున్న చర్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం స్థానికుల నుండి సమస్యలను ఆమె తెలుసుకుని, తక్షణం పరిష్కరించాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, టిడిపి స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# యూరియా పంపిణీలో రైతన్నల మధ్య వాగ్వాదం, తోపులాట



**కలసపాడు: మేజర్‌న్యూస్:** కలసపాడు మండలం లోని రాజుపాలెం గ్రామ రైతు భరోసా కేంద్రం వద్ద రైతులు ఉదయం నుంచి సాయంత్రం వరకూ క్యూలో నిలబడినప్పటికీ కొంత మంది తాము కొద్ది సేపు లైన్ లో నిలిచిన రైతులలో కొంత మంది తమ ఇష్టానుసారంగా లైన్ లో చెప్పులు పెట్టీ మధ్యలో దూరటం,ఒక వ్యక్తి లైన్ లో నిల్చొని గంటల తరబడి క్యూలో ఉన్నా వారు లైన్ లో నిలిచిన ప్పటికి దౌర్జన్యంగా వరుస లోనికి దూరటం సంయమనం పాటించక తోపులాట చోటు చేసుకుందని రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. యూరియా కొరత వల్ల రైతులు అనేక కష్టాలను ఎదుర్కొంటున్నారు,కొన్ని ప్రాంతాలలోవారు యూరియా కోసం గంటల తరబడి క్యూలో నిలబడాల్సి వస్తోంది, కొందరు నిలబడటం, అప్పుడే తోపు లాటలు జరగడం వంటి పరిస్థితులు,ఎదుర్కొంటున్నారు. ఎరువుల కొరత వలన పంటలకు సరైన సమయంలో యూరియా అందక, రైతుల ఇబ్బందులు ఎన్నో అవస్థలు పడుతున్నామని రైతుల సమస్యలను,పరిష్కరించడంలో వ్యవసాయ అధికారులు గట్టి చర్యలు తీసుకోవాలని మండల రైతులు కోరారు. యూరియా కోసం ఉదయం నుంచి సాయంత్రం వరకు లైన్లలో నిలబడాల్సి వస్తోంది.ఒక్కో బస్తా కోసం కష్టాలు పడాల్సి వస్తుందని రైతులు వాపోయారు. పంటకు సరిపడా యూరియా దొరక్క, కొద్దిపాటి యూరియా కోసం కూడా రైతులు ఇలా ఇబ్బంది పడుతున్నామని రైతులు అవేదన వ్యక్తం చేశారు. యూరియా లభించక పోవడంతో పంటలకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని,గతంలో జరిగిన కొన్ని సంఘటనలు రైతుల గుండెల్లో గుబులు రేపుతు న్నాయని, యూరియా పంపిణీ సమయంలో తోపులాటలు జరగడం, టోకెన్ల కోసం రైతుల మధ్య వాగ్వాదం, నిరసనలు వంటి సంఘటనలు చోటు చేసుకున్నాయి.ఇప్పటి కైన సంబంధిత అధికారులు రైతుల పట్ల ఆసక్తి కలిగి రైతులకు ఎరువులు విత్తనాలు క్రిమి సంహారక మందులు సకాలంలో అందించి రైతులు అవేదన బీ చెంద కుండా సరైన సమయంలో కావలసిన ఎరువులు విత్తనాలు క్రిమి సంహారక మందులు సకాలంలో అందించాలని రైతులు కోరుతున్నారని ఎస్.టీ.యూ.జిల్లా అసోసియేట్ అధ్యక్షులు చిన్నపురెడ్డి.వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పోలీసుల అదుపులో విద్యుత్ మోటార్ దొంగలు



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప నగరంలో ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల జరిగిన విద్యుత్ తీగలు, మోటర్లు, బ్యాటరీలు దొంగతనాలకు పాల్పడిన వారిపై పోలీసులు ప్రత్యేకంగా నిఘ ఉంచి శుక్రవారం గుర్రాల గడ్డ వీధిలోని జండా చెట్టు వద్ద ఎస్సై ప్రతాప్ రెడ్డి సిబ్బందితో కలిసి ఐదు మంది దొంగలను పట్టుకొని అరెస్టు చేసి వారి వద్ద నుండి విద్యుత్ వైర్లు, కాపర్ వైర్ రెండు బ్యాటరీలు, సుమారు 70 వేల రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లు వన్ టౌన్ సీఐ చిన్న పెద్దయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన ముద్దాయిలు షేక్ తబ్రీస్ కోటగడ్డ వీధి కడప, షేక్ ఉమర్ బిస్మిల్లా నగర్, షేక్ సద్దాం వైఎస్ఆర్ కాలనీ, షేక్ ముర్షాద్ ఖాన్, చిలకల బావి వీధి, షేక్ గౌస్ పీర్ రవీంద్ర నగర్, వీరంతా జల్సాలకు అలవాటు పడి ఇటీవల జరిగిన విశ్వం థియేటర్లో మోటార్లు, కరెంటు వైర్లు, బ్యాటరీలు దొంగతనం చేశారని, పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నామని గతంలో ఏవైనా దొంగతనాలలో వీరు పాత్ర ఏమైనా ఉందా అన్న కోణంలో కూడా విచారిస్తున్నట్లు వన్ టౌన్ సిఐ తెలిపారు.

## జాతీయ స్థాయి కబడ్డీ రన్నర్స్‌కు ఎస్టియు అభినందనలు



**బి.కోడూరు, మేజర్‌న్యూస్ :** జాతీయస్థాయి కబడ్డీ పోటీలలో పెండ్లిమర్రి కేజీబీవీ విద్యార్థినులు రన్నర్స్‌గా నిలవడం అభినందనీయమని ఎస్టియు రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి, జిల్లా ఆర్థికకార్యదర్శి యు.సుబ్రమణ్యం పేర్కొన్నారు. ఇటీవల జాతీయ స్థాయి కబడ్డీ అండర్-19 పోటీల యందు పాల్గొన్న కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినిలు రన్నర్స్‌గా నిలిచిన సందర్భంగా ఎస్టీయూ కలసపాడు మండల శాఖ ఆధ్వర్యంలో కేజీబీవీ పాఠశాలకు వెళ్లి వ్యాయామ ఉపాధ్యాయురాలు ఎస్.వాణి, విద్యార్థినులు హేమశ్రీ,కల్యాణి, షఫియా,మంజుల,శృతి, మహేశ్వరి,సుమాంజలి,నిహారిక, కీర్తి,శిరీష,అమరావతి,కీర్తన లను శాలువా మరియు బహుమతులతో అభినందించారు. రమణారెడ్డి, సుబ్రమణ్యం మాట్లాడుతూ అన్ని రంగాలలో బాలికలు రాణించినప్పుడే దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు. జాతీయస్థాయిలోనూ కలసపాడు మండలానికి కేజీబీవీలకు ఒక మంచి గుర్తింపు తెచ్చిన వ్యాయామ ఉపాధ్యాయురాలు, విద్యార్థినిలు అభినందనీయులన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని మిగిలిన విద్యార్థినులు కూడా చదువులోనూ, క్రీడలలోనూ రాణించాలన్నారు. కేజీబీవీలలో చదివే అనాథ,పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులను విద్యాపరంగానూ, క్రీడలలోనూ తీర్చిదిద్దుతున్న స్పెషలాఫీసర్ మరియు ఉపాధ్యాయినులు అందరికీ ఆదర్శప్రాయం అన్నారు. పిఈటికి 5వేల రూపాయలు,విద్యార్థినులకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల చొప్పున నగదు ప్రోత్సాహకాన్ని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ఎస్టియు మండల శాఖ అధ్యక్ష,ప్రధాన,ఆర్థిక కార్యదర్శులు ఎస్.వి. సత్యనారాయణ, ఎం.బాలరాజు నాయక్,పి.గురు ప్రసాద్,జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు సి.వెంకటరెడ్డి,జిల్లా కమిటీసభ్యులు మూల రామకృష్ణారెడ్డి, జి.రమణారెడ్డి, జిల్లా కౌన్సిలర్ విజయ భాస్కర్ రెడ్డి,శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సేవకుడు, బి.జె.పి నాయకుడు పెద్దిరెడ్డి సతీష్ రెడ్డికి ఘన సన్మానం..!

**బికోడూర్ మేజర్‌న్యూస్ :** బద్వేలులో మహాత్మ జ్యోతిరావ్ పూలే 135 వ వర్ధంతి సందర్భముగా శుక్రవారం బద్వేలు పట్టణం లోని మహాత్మ జ్యోతిరావ్ పూలే విగ్రహం వద్ద 135 వ వర్ధంతి కార్యక్రమని పూలే ఉత్సవ కమిటీ అధ్యక్షతన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విగ్రహ నిర్మాణ కమిటి ఛైర్మెన్ బద్వేలు గురుమూర్తి సామాజిక సేవకుడు పర్యావరణ పరిరక్షకుడు, బి.జె.పి నాయకులు పెద్దిరెడ్డి సతీష్ రెడ్డికి ఘన సన్మానించి రతన్ టాటా అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బద్వేల్ పట్టణానికి చెందిన బిజెపి నాయకుడు పెద్దిరెడ్డి సతీష్ రెడ్డి పర్యావరణ సంరక్షకునిగా ఎన్నో వేల చెట్లను నాటి నాటడం దాని పరిరక్షణలో భాగంగా ప్రతినిత్యం చెట్లకు నీరు పోసి కాపాడడం అదేవిధంగా పలు సామాజిక కార్యక్రమాల సందర్భంగా ఎంతోమంది పేదలకు అన్నదానాలు వస్త్ర దానాలు అందజేయడం ఆపదలో ఉన్న వారిని గుర్తించి వారికి ఆర్థిక సహాయం చేయడం ఆయన గొప్పతనం అన్నారు. ఎఆరయస్ రతన్ టాటా ఫౌండేషన్ ద్వారా తండ్రి లేని ముస్లిం పేదవిద్యార్థినికి గురుమూర్తి, గోపాలస్వామి,సతీష్ రెడ్డి ఆర్థిక సహాయము,పెన్నులు పుస్తకాలు మరియు దివ్యాంగుల అధ్యక్షులు ఇండ్ల ఓబులేశుకు డిశంబర్ లో జరుగు ప్రపంచ దివ్యాంగుల కార్యక్లమానికి ఆర్థిక సహాయముఅందజేశారన్నారు.పర్యావరణ పరిరక్షకులు, సామాజిక సేవకులు,సీనియర్ బి.జె.పి నాయకులు పెద్దిరెడ్డి సతీష్ రెడ్డికి దుశ్శాలువా,రతన్ టాటా జ్ఞాపిక తో ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో పూలే ఉత్సవ కమిటీ ఛేర్మెన్ యర్రగొల్ల గోపాలస్వామి,విగ్రహ నిర్మాణ కమిటి వైస్ ఛైర్మెన్ వజ్రాల వెంకటస్వామి,పెద్దిరెడ్డి సతీష్ రెడ్డి, ఆవాజ్ అధ్యక్ష కార్యదర్శులు యస్.ఎ సత్తార్,అన్వర్ బాష,ఛాన్ భాష, పట్టణ అభివృద్ధి సొసైటి ఉపాధ్యక్షులు కె.వి సుబ్బారావు,గనుమంతు రాజేష్, శ్రీనివాసులు రెడ్డి,మరాఠా జాతీయ అధ్యక్షులు బి.యం.కె సాగర్,యస్.సి యస్.సి,యస్.టి మానిటరింగ్ కమిటి సభ్యులు నారాయణ, దళిత సంఘాల నాయకులు ఒ.యస్.వి ప్రసాద్, రామసుబ్బయ్య, పిచ్చయ్య, కేశవయ్య,వెంకటరమణ,బి.సి సెల్ జిల్లా అధ్యక్షులు శివరాం,సుభాన్ బీ,దివ్యాంగుల అధ్యక్షులు ఓబులేశు తదితర ప్రజాసంఘాల నాయకులు హాజరయ్యారు.



# నేడు విద్యుత్‌కు అంతరాయం

**తొండూరు మేజర్‌న్యూస్ :** శనివారం ఉదయం 08.30 గంటల నుండి మధ్యాహ్నం 15:00గంటల వరకు Thonduru feeder line shifting work, KV Mallela sub station, పరిధిలోని పల్లెలకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుంది. దయచేసి ప్రజలు మరియు రైతులందరూ సహకరించవలసినదిగా కోరుతున్నానని విద్యుత్ ఏఈ వి.బాలసంజీవులు ఒక ప్రకటనలో తెలిపారు.

# గొర్రెలకు నీలి నాలుక వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### పశుసంవర్ధక శాఖ ఏడి అమర్నాథ్ రెడ్డి



**తొండూరు మేజర్‌న్యూస్ :** గొర్రెలకు వ్యాపించే గాలికుంటు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పశుసంవర్ధక శాఖ ఏడి అమర్నాథ్ రెడ్డి గొర్రెల కాపరులకు సూచించారు. శుక్రవారం మండలంలోని ఇనగలూరు గ్రామంలో గొర్రెలకు నీలి నాలుక వ్యాధి సోకకుండా పశుసంవర్ధక శాఖ సిబ్బంది పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ పశు వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించి గొర్రెలకు వ్యాధి నివారణకు టీకాలను స్వయంగా వేశారు. ఈ సందర్భంగా ఆయన గొర్రెల కాపర్ల మంద వద్దకు వచ్చి గొర్రెలకు సోకే జబ్బుల గురించి అడిగి తెలుసుకున్నారు. గొర్రెలకు నీలి నాలిక వ్యాధి వచ్చే ఆస్కారం ఉండడంతో సాయంత్రం వేళ వేప ఆకులతో పొగ వేసుకోవాలని సూచించారు. గొర్రెలకు జబ్బులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,సలహాలు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సహాయకురాలు మౌనిక,కృష్ణ, గొర్రెల కాపరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు బకాయిలను వెంటనే చెల్లించాలి

### యస్.టీ.యూ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు వెంకటరెడ్డి డిమాండ్



**కలసపాడు: మేజర్‌న్యూస్:** కడప జిల్లాలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయు లకు చెల్లించ వలసిన అన్ని రకాల బకాయిలను వెంటనే ప్రభుత్వం చెల్లించాలని యస్.టీ.యూ జిల్లా ఆసోసియేట్ అధ్యక్షులు చిన్నపురెడ్డి వెంకటరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. జిల్లాలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు ప్రతి సంవత్సరం, డిసెంబర్, జనవరి నెలలో సరెండర్ లీవ్ బిల్లులుపెట్టినప్పటికీ,ఉపాధ్యాయులకు, గత మూడు సంవత్సరాల నుండి సరెండర్ లీవ్ అమౌంట్ కూడా చెల్లించడంలేదని అవేదన వ్యక్తం చేస్తున్నారని అలాగే పెండింగ్ లో ఉన్న డి.ఏ, బకాయిలు, పిఆర్సి బకాయిలు తక్షణమే చెల్లించి కూటమి ప్రభుత్వం,ఉద్యోగ ,ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం కడప జిల్లా అసోసియేట్ అధ్యక్షులు చిన్నపు రెడ్డి వెంకట రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ద్విచక్ర వాహనం అదుపు తప్పి వ్యక్తికి తీవ్ర గాయాలు



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణంలోని పాత ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో సాంబ శివ వ్యక్తి ద్విచక్ర వాహనం అదుపుతప్పి క్రింద పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. పులివెందుల పట్టణం బాకరాపురంకు చెందిన సాంబశివ తన ద్విచక్ర వాహనంలో వెళుతుండగా ఎదురుగా ఆటో రావడంతో ఆటోను తప్పించబోయి క్రింద పడిపోయాడు. దీంతో సాంబశివ కు మొహం మీద తీవ్ర గాయాలయ్యాయి. సంఘటన జరిగిన సమీపంలో వాహనాల తనిఖీ చేస్తున్న సీఐ హాజీవల్లి స్పందించి సాంబశివను 108 వాహనం లో చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. సాంబశివ అతిగా మద్యం సేవించి వాహనం వాహనం అదుపుతప్పి కింద పడినట్లు స్థానికులు తెలిపారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

# బద్వేలులో మహాత్మ జ్యోతిరావ్ ఫూలే వర్ధంతి వేడుకలు

**బి కోడూర్ మేజర్‌న్యూస్ :** బద్వేలు పట్టణం లో గల మహాత్మ జ్యోతిరావ్ పూలే విగ్రహం వద్ద శుక్రవారం 135 వ వర్ధంతి వేడుక కార్యక్రమం పూలే ఉత్సవ కమిటీ ఆధ్వర్యాన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహ నిర్మాణ కమిటి ఛైర్మెన్ బద్వేలు గురుమూర్తి మాట్లాడుతూ పూలే మహారాష్ట్ర లోని సతారా జిల్లాలో జన్మించి నవంబర్ 28,1890 లో మరణించారు. విద్యకు దూరంగా వున్న ఆనాటి ప్రజలందరూ విద్యావంతులు కావాలని, ముఖ్యంగా మహిళలు విద్యావంతులు అయితే కుటుంబము దేశమూ అభివృద్ధి చెందుతుందని తన భార్య సావిత్రి బాయి పూలేకు విద్యనేర్పి పూణేలో 1848 లో భారతదేశం లోనే ప్రప్రధమ బాలికల పాఠశాలను ఏర్పాటుచేసిన గొప్ప సంఘసంస్కర్త,ప్రజల చేత మహాత్మ అని బిరుదు పొంది రైతుల,కార్మికుల,పేద,బడుగు బలహీన వర్గాల అసమానతలను నిర్మూలనకు అహర్నిశలు కృషిచేసిన సంఘసంస్కర్త అని ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలన్నారు. ప్రభుత్వం రాష్ట్రంలో గల అన్ని నియోజక వర్గాల్లో పూలే బి.సి భవనాలను నిర్మించి బి.సి ల ఐక్యతకు, చైతన్యానికి,అభివృద్ధికీ కృషిచేయాలన్నారు. అనంతరం ఎఆరయస్ రతన్ టాటా ఫౌండేషన్ పేద తండ్రి లేని ముస్లిం విద్యార్థినికి గురుమూర్తి, గోపాలస్వామి,సతీష్ రెడ్డి ఆర్థిక సహాయము,పెన్నులు పుస్తకాలు మరియు దివ్యాంగుల అధ్యక్షులు ఇండ్ల ఓబులేశుకు డిశంబర్ లో జరుగు ప్రపంచ దివ్యాంగుల కార్యక్లమానికి ఆర్థిక సహాయము అందించామన్నారు. ఈ కార్యక్రమంలో పూలే ఉత్సవ కమిటీ ఛేర్మెన్ యర్రగొల్ల గోపాలస్వామి,విగ్రహ నిర్మాణ కమిటి వైస్ ఛైర్మెన్ వజ్రాల వెంకటస్వామి,పెద్దిరెడ్డి సతీష్ రెడ్డి, ఆవాజ్ అధ్యక్ష కార్యదర్శులు యస్.ఎ సత్తార్,అన్వర్ బాష,ఛాన్ భాష, పట్టణ అభివృద్ధి సొసైటి ఉపాధ్యక్షులు కె.వి సుబ్బారావు,గనుమంతు రాజేష్, శ్రీనివాసులు రెడ్డి,మరాఠా జాతీయ అధ్యక్షులు బి.యం.కె సాగర్,యస్.సి యస్.సి,యస్.టి మానిటరింగ్ కమిటి సభ్యులు నారాయణ, దళిత సంఘాల నాయకులు ఒ.యస్.వి ప్రసాద్, రామసుబ్బయ్య, పిచ్చయ్య, కేశవయ్య,వెంకటరమణ,బి.సి సెల్ జిల్లా అధ్యక్షులు శివరాం,సుభాన్ బీ,దివ్యాంగుల అధ్యక్షులు ఓబులేశు తదితర ప్రజాసంఘాల నాయకులు హాజరయ్యారు.



# మహిళ భద్రతే పోలీసుల లక్ష్యం




**కడప క్రైమ్ మేజర్‌న్యూస్:** మహిళల భద్రత పై విస్తృతంగా అవగాహన కల్పిస్తూ గ్రామ, వార్డు సచివాలయాల వద్ద అవగాహనలో భాగంగా ఎమర్జెన్సీ, టోల్ ఫ్రీ నెంబర్లను సూచిస్తూ పోస్టర్లను పోలీసులు అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. ఆపద సమయాల్లో తక్షణ సహాయం కోసం అందుబాటులో ఉన్న ముఖ్యమైన హెల్ప్‌లైన్ నంబర్లను పోస్టర్లపై ముద్రించారు. తక్షణ పోలీస్ సాయానికి టోల్ ఫ్రీ నెంబర్లకు కాల్ చేయాలని పోలీస్ అధికారులు సూచిస్తున్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండేందుకు జిల్లాలో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి గ్రామానికి పోలీస్ కానిస్టేబుల్ ను నియమించడం జరిగింది. టోల్ ఫ్రీ నెంబర్లతో పాటు సంబంధిత కానిస్టేబుల్ మొబైల్ ఫోన్ నెంబర్ ను కూడా పోస్టర్లలో ముద్రించి ప్రజలకు అందుబాటులో ఉంచారు.

# ప్రజా సమస్యల తక్షణ పరిష్కారమే లక్ష్యం

### బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి

**బి కోడూరు మేజర్‌న్యూస్ :** ప్రజా దర్బార్ అంటే ప్రజల సమస్యలను తక్షణ పరిష్కార లక్ష్యంఅనిబద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి తెలిపారు. స్థానిక బద్వేల్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రితేష్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజాదర్బాలు సమస్యలను పరిష్కరించాలంటూ వచ్చిన ప్రజల నుండి ఆయన నేరుగావినతులు స్వీకరించి, వారి సమస్యలపై సవనియంగా తెలుసుకొని సంబంధిత శాఖల అధికారులతో చర్చించి సమస్యలను అలసత్వం వహించకుండా త్వరితగతినపరిష్కరించాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద ప్రజల సమస్యలు ప్రభుత్వం దృష్టికి చేరేలా చేయడంలో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ప్రజా దర్బార్ ముఖ్య పాత్ర పోషిస్తోంది అని. ఈ కార్యక్రమం ద్వారా ఎంతోమంది ప్రజలు తమ సమస్యలను నేరుగా నాయకులకు తెలియజేసే అవకాశం పొందుతున్నారు అని, సమస్యలు వేగంగా పరిష్కారం అవుతుండటం పట్ల ప్రజలు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ బొజ్జ రోషన్న , పలువురు నాయకులు, స్థానిక పార్టీ కార్యకర్తలు ఫిర్యాదుదారులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్ : బిటెక్ రవి



**పులివెందుల, మేజర్‌న్యూస్:** .ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి పేర్కొన్నారు. పులివెందుల టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల విన్నతులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజలు అందించిన అర్జీలను పరిశీలించి, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు అక్కడికక్కడే సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రథమ ప్రాధాన్యత అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

**పులివెందుల మేజర్‌న్యూస్ :** మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి సమస్యలను ఎప్పటికీ పరిష్కరించే విధంగా చర్యలు చేపడుతున్నట్లు కో ఆప్షన్ మెంబర్ చంద్రమౌళి అన్నారు. వెంకటాపురం బీసీ కాలనీ వెళ్లే దారిలో డ్రైనేజీ పొంగిపొర్లు పొర్లుతుండడంతో సమస్యను మున్సిపల్ ఇంచార్జ్ మనోహర్ రెడ్డి చైర్మన్ వరప్రసాద్ కమిషనర్ రాముడు దృష్టికి తీసుకెళ్లడంతో వారు స్పందించి వెంటనే పారిశుద్ధ్య కార్మికులతో శుభ్రం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సమస్యలు వెంటనే పరిష్కరించాలని చూపిన వైఎస్ మనోహర్ రెడ్డికి చైర్మన్ వరప్రసాద్‌కు మున్సిపల్ కమిషనర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# సురేంద్రనగర్‌లో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని అధికారులకు సూచన



**బి కోడూర్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోనిసురేంద్ర నగర్ లో సిసి రోడ్డు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ప్రజాదర్బాలలో మహిళలు కోరగా సంబంధిత అధికారులకు సురేంద్ర నగర్ లో సిమెంట్ రోడ్డు నిర్మాణానము చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించినటిడిపి ఇన్చార్జ్ రితేష్ రెడ్డి బద్వేల్ టిడిపి పార్టీ ఆఫీసు నందు ఈరోజు నిర్వహించిన ప్రజా దర్బార్ ప్రజా దర్బార్ కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గంలోని పలు సమస్యలపై వచ్చిన ప్రజల యొక్క సమస్యను సానుకూలంగా స్పందించి ప్రజల యొక్క సమస్యను పలు అధికారులతో మాట్లాడి పరిష్కరించడం జరిగినది ముఖ్యంగా బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలోని సీసీ రోడ్లు లేవు అని వచ్చిన ఫిర్యాదులను సురేంద్ర నగర్ లో సీసీ రోడ్లు నిర్మించాలని మహిళలు ఇచ్చిన ఫిర్యాదును తక్షణమే స్పందించి అధికారులతో ఫోన్ చేసి మాట్లాడి అధికారులను అక్కడికి వెళ్లి చూసి వీలైనంత త్వరగా రోడ్లను వేయాలని ఆదేశించడం జరిగినది ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి ఇన్చార్జ్ రితీష్ కుమార్ రెడ్డి, బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోషన్న పాల్గొన్నారు.

# చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలించిన జడ్పి సిఈఓ ఓబులమ్మ



**చెన్నూరు మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని చెన్నూరు చెత్త సంపద కేంద్రాన్ని శుక్రవారం జడ్పీ సీఈఓ ఓబులమ్మ గారు సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెత్త సంపద కేంద్రంలో చేరే చెత్తను సక్రమంగా వేరు చేసి సేంద్రియ ఎరువుల తయారీ ద్వారా సంపద సృష్టించుకోవాలని సూచించారు. గ్రామంలో పరిసరాల పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ప్రతి ఇంటిలోని పొడి చెత్త %-% తడి చెత్తను వేర్వేరు బుట్టల్లో వేసి వీధుల్లోకి వచ్చే చెత్త బండ్లకు అప్పగించేలా ప్రజలకు తెలపాలని సూచించారు. అలాగే ప్లాస్టిక్ వ్యర్థాలు మరియు ప్రమాదకర వ్యర్థాల వల్ల కలిగే నష్టాలను గ్రామస్థులకు వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కిరణ్ మోహన్ రావు, డిప్యూటీ ఎంపీడీవో గురువేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి రాజేష్, క్లాప్ మిత్రులు పాల్గొన్నారు.

# ఈనెల 30న వాల్మీకుల ఆత్మీయ సమావేశాన్ని జయప్రదం చేయండి



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** వాల్మీకుల ఎస్టి సాధన కొరకు జరిగే పోరాటంలో వాల్మీకులంతా కలిసికట్టుగా పోరాడాలని ఉద్దేశంతో నియోజకవర్గంలోని వాల్మీకుల నాయకులతో కలిసి ఐక్యంగా ఈనెల 30వ తేదీన ఉదయం 10 గంటలకు మదర్ తెరిసా ఫౌండేషన్ లో జరిగే ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు. కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు శ్రీమతులు బోయ పులికొండ హాజరవుతున్నట్లు తెలిపారు. ఎన్నో దశాబ్దాల కాలంగా అనగదొక్కబడుచు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగానూ వెనుకబడిన వాల్మీకులను చైతన్యపరిచి ప్రభుత్వానికి కళ్ళు తెరిపించే విధంగా నిరంతర పోరాటం కొనసాగించాలని తీర్మానించారు. అందులో భాగంగా వాల్మీకిలు అందరూ సమావేశంలో భాగస్వాములు అయి సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి నాయకులు మానం ఆంజనేయులు, నల్లబోతుల వెంకటేశ్వర్లు, నర్సిపల్లి పుల్లయ్య, మాయలు అశోక్, మన్నెం రామకృష్ణ, మరియు కోటకొండ సిరియల్ తదితరులు పాల్గొన్నారు.

# స్కాలర్‌షిప్ పరీక్షలకు పోటీపడే విద్యార్థులకు సువర్ణ అవకాశం

**పులివెందుల మేజర్‌న్యూస్:** బివిద్య, విలువలు, విశ్వసనీయతలే పునాదిగా ఆవిర్భవించిన వైఎస్ఆర్ టీచర్స్ అసోసియేషన్ ఉపాధ్యాయుల సమస్యలకు సకాలంలో స్పందిస్తూ,వాటి సత్వర పరిష్కారానికై చొరవ చూపుతూ, అనతి కాలంలోనే అందరి ఆదరాభిమానాలను చూరగొన్న విషయం అందరికీ తెలిసిందే. ఉపాధ్యాయుల ప్రయోజనాలను కాపాడడంలో రాజీలేని పోరాటం సాగిస్తున్న అసోసియేషన్ ఉపాధ్యాయుల ట్రాన్స్ఫర్స్,ఐటీ రిటర్న్స్ వంటి సందర్భాలలో ఉపాధ్యాయులకు అందుబాటులో ఉంటూ సలహాలు, సూచనలు, సాంకేతిక సహకారం అందిస్తున్న సంగతి తెలిసిందే చదువులో చురుగ్గా ఉండి, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులను ప్రోత్సహిస్తూ విద్యార్థి స్నేహంతో వెలుగొందుతోంది వైఎస్ఆర్ టీచర్స్ అసోసియేషన్ ఇప్పుడు మరో అడుగు ముందుకేసి జాతీయ ఉపకార వేతనాల పరీక్ష NMMS రాసే 8వ తరగతి విద్యార్థులకు నమూనా పరీక్ష నిర్వహించడం ద్వారా అద్భుత అవకాశాన్ని కల్పిస్తోంది. %చీవీమీ% ఆశావహులకు ఎంతగానో ఉపకరించే ఈ నియోజకవర్గస్థాయి పరీక్ష వివరాలు ఇవే

**పరీక్ష తేదీ: 30- 11 - 2025, ఆదివారం**

ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పులివెందుల లోని అహోబిలాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల పోటీ పరీక్ష జరుపబడును. బిఒక్కో పాఠశాల నుంచి ఎంతమంది విద్యార్థులైనా పాల్గొనవచ్చు. అందరికీ మధ్యాహ్నం భోజనం ఉంటుంది. భోజనం తర్వాత ఫలితాలు ప్రకటించి,బహుమతులు అందజేయబడతాయి. పోటీ పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి ప్రథమ బహుమతిగా 5000 రూపాయలు ద్వితీయ బహుమతిగా 3000 రూపాయలు తృతీయ బహుమతిగా 2000 రూపాయలు మరియు ఒక్కొక్కరికి 500 రూపాయలు చొప్పున 10 మందికి consolation బహుమతులు ఉంటాయి పులివెందుల నియోజకవర్గంలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది విద్యార్థులను ఈ పరీక్షకు సన్నద్ధం చేసి ఎక్కువ మంది విద్యార్థులను తీసుకురావలసిందిగా కోరుకుంటున్నాం ఏమైనా తెలియకుంటే ఈ నెంబర్లను సంప్రదించవలసిందిగా కోరుకుంటున్నాము. 9885560568, 8639345661, 8978011171, 9014998879 8074158249

# విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ అవినాష్ రెడ్డి

**బి కోడూర్ మేజర్‌న్యూస్ : బద్వేలు** టౌన్ తెలుగుగంగ కాలనీలో నూతనంగా నిర్మించినదేవస్థానంలో సీతా, లక్ష్మణ, హనుమత్సమేత శ్రీరామచంద్రస్వామి వారి నూతన విగ్రహ ప్రతిష్ఠా మరియు కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమంలో భాగంగా పురో పురోహితులు వేద మంత్రోచ్చారణల నడుమ పూజలు నిర్వహించిఎంతో భక్తి శ్రద్ధల మధ్య అత్యంత వైభవంగా విగ్రహ ప్రతిష్ట కుంభాభిషేక కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పెద్దపోలిరెడ్డి , పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీ బ్రహ్మానంద రెడ్డి , అంకిరెడ్డి, కాలనీవాసుల ఆహ్వానం మేరకు ఎంపీ అవినాష్ రెడ్డి , ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి , ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ , రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి , నియోజకవర్గ బూత్ కన్వీనర్లు సమన్వయకర్త కల్లూరి రమణారెడ్డి ప్రత్యేక అతిథులుగా విచ్చేశారు. వేదపండితుల పవిత్ర మంత్రోచ్చరణల మధ్య పూర్ణకుంభ స్వాగతం అందుకుని దేవాలయ ప్రాంగణంలోకి ప్రవేశించిన నాయకులు, శ్రీరామ సంప్రదాయం ప్రకారం నిర్వహించిన ప్రతిష్ఠా హోమం, అభిషేకం వంటి పూజా కార్యక్రమాలలో భక్తి భావంతో పాల్గొన్నారు. అనంతరం పండితుల ఆశీర్వచనాలు స్వీకరించి, భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేసి కార్యక్రమాన్ని మరింత పుణ్యమయంగా మార్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పలు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు భక్తులుతదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మాక్ అసెంబ్లీలో పాల్గొన్న విద్యార్థినికి ఎస్టీయు ఆధ్వర్యంలో ఘన సన్మానం

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** ఎస్టీయు మైదుకూరు మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన విద్యార్థుల మాక్ అసెంబ్లీలో పాల్గొన్న విద్యార్థిని వీర ఉదయశ్రీకి ఘన సన్మానం జరిగింది. అమరావతిలో జరిగినటువంటి విద్యార్థుల మాక్ అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా మైదుకూరు నియోజకవర్గం నుంచి పాల్గొన్న పసల వీర ఉదయశ్రీ, తాండ గిరిజనులు, రహదారుల సమస్యలను గురించి వివరించి అందరి మన్ననలు పొందిది. శెట్టివారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలొ పదవ తరగతి చదువుతున్న పసల వీర ఉదయశ్రీని శాలువా,మెమెంటోతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్రో పాధ్యాయ సంఘం కడప జిల్లా ప్రధాన కార్యదర్శి కె. పాలకొండయ్య మాట్లాడుతూ ఎన్నో వేల మందికి రాని అవకాశం ఉదయశ్రీ కి వచ్చినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ, అసెంబ్లీలో అడుగు పెట్టడానికి పేద ధనిక అనే తేడా లేదని మనకున్న వాక్చాతుర్యం, తెలివితేటలు, సబ్జెక్టుపై మనకున్న అవగాహన ఇవన్నీ కలిపి మనల్ని ముందుకు నడిపిస్తాయని అటువంటి అన్ని విషయాలను ఉనికి పుచ్చుకున్న ఉదయశ్రీని మిగిలిన విద్యార్థులందరూ ఆదర్శంగా తీసుకొని ఎటువంటి కార్యక్రమం జరిగిన అందులో పాల్గొనడానికి సిద్ధంగా ఉండాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అహల్య భాయ్,ఎస్టీయు నాయకులు జిల్లా అదరపు ప్రధాన కార్యదర్శి గోశెట్టి రామమోహన్ , జిల్లా ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, రీజినల్ కన్వీనర్ రమణయ్య, మండల శాఖ అధ్యక్షులు కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్య,ఆర్థిక కార్యదర్శి విజయ నరసింహారాజు, ఎస్టీయు సీనియర్ నాయకులు సురేష్, రవీంద్రారెడ్డి, మనోహర్, వెంకటరమణ పాఠశాల ఉపాధ్యాయిని/ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమం జయప్రదం చేయడం జరిగింది.



# ఉషాకిరణ్ పూర్వ విద్యార్థికి అరుదైన గుర్తింపు

## - కరస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి హర్షం



**వేంపల్లె మేజర్‌న్యూస్:** స్థానిక ఉషాకిరణ్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి ముతుకూరు రత్నం కీ అరుదైన గుర్తింపు లభించింది. ఢిల్లీకి చెందిన నీతి అయోగ్, రాష్ట్రీయ నైతికత సమ్మాన్ 2025 ఏడాదికి గాను దేశవ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో పోటి పరీక్షలకు శిక్షణనిచ్చే వందమంది ఉత్తమ బోధకుల్లో ఒకరిగా రత్నం ని గుర్తించారు. పోటి పరీక్షలకు శిక్షణ తీసుకుంటున్న నిరుద్యోగులకు ఆంగ్ల భాష నైపుణ్యాలను పెంపోదించడంలో రత్నం విశేష కృషి చేస్తున్నందుకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం ప్రశంస పత్రం అందజేసింది. తమ పాఠశాల పూర్వ విద్యార్థికి లభించిన అరుదైన గౌరవం పట్ల కరస్పాండెంట్ రమణారెడ్డి, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరింత ఉన్నతంగా రానించాలని ఆకాంక్షించారు.

# బూత్ స్థాయి అధికారులు, సూపర్వైజర్‌లకు శిక్షణా కార్యక్రమం



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ నియోజకవర్గ పరిధిలోని బూత్ స్థాయి అధికారులు, సూపర్వైజర్ లకు శుక్రవారం రెవిన్యూ డివిజన్ అధికారి కార్యాలయం బద్వేల్ నందు ఈ సి ఐ ఆదేశాల మేరకు కడపజిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు , బద్వేలు నియోజకవర్గం ఎన్నికల నమోదు అధికారి మరియు ఆర్డిఓ చంద్రమోహన్ నియోజకవర్గంలోని బూత్ స్థాయి అధికారులు మరియు సూపర్వైజర్ లతో ఎస్ ఐ ఆర్ 2026 లో భాగంగా 2002 ఓటర్ లిస్టు ని 2025 ఓటర్ లిస్ట్ కు బూత్ లెవెల్ అధికారి అప్లికేషన్ నందు మ్యాపింగ్ మరియు వారి యొక్క వారసులుయొక్క మ్యాపింగ్ నకు సంబంధించి శిక్షణ కార్యక్రమము నిర్వహించడం జరిగినది ఈ శిక్షణా కార్యక్రమమునకు గోపవరం తాసిల్దార్ వారు మరియు బద్వేలు నియోజకవర్గం ఎలక్షన్ డిప్యూటీ తాసిల్దారు వారు మరియు సూపర్వైజర్లు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com

శనివారం 29 నవంబర్ 2025

## మహిళా భద్రతపై పోలీసులు విస్తృత అవగాహన




**చెన్నూరు మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు చెన్నూరు సి.ఐ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో చెన్నూరులో మహిళా భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా చెన్నూరు పోలీసులు పట్టణంలోని రద్దీ ప్రాంతాల్లో 'మీ రక్షణ మా బాధ్యత' నినాదంతో పోస్టర్లను ఏర్పాటు చేశారు.ఈ పోస్టర్ల ద్వారా ఆపద సమయాల్లో మహిళలు,పిల్లలు తక్షణ సహాయం పొందేందుకు ఉపయోగపడే టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్లను ప్రజలకు తెలియజేశారు.112, అత్యవసర సహాయం,1098, చైల్డ్‌లైన్ (పిల్లల రక్షణ),181, గృహ హింస ఫిర్యాదులు,1091, మహిళల వేధింపుల ఫిర్యాదులు,1930, సైబర్ నేరాల టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్,సైబర్ మిత్ర, సైబర్ అవగాహన కోసం పోస్టర్లలో ముఖ్య హెల్ప్‌లైన్ నంబర్లు పొందుపరిచారు. మహిళలు,పిల్లల భద్రత కోసం పోలీసులు చేపట్టిన ఈ చర్యపై స్థానికులు అభినందనలు తెలిపారు.

## ఎస్సారైటీ ప్రొద్దుటూరు హెచ్.సి.ఎల్ టెక్ చెన్నైల మధ్య ఎంఓయు




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని లింగాపురంలో వున్న శ్రీ సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం చెన్నైకి చెందిన హెచ్ సి ఎల్ టెక్ కంపెనీ వారు ఇంజనీరింగ్ చదువుతున్న ప్రతి విద్యార్థికి జెన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మీద శిక్షణ ఇవ్వడంతోపాటు ప్రతి విద్యార్థికి ఏడాదికి మూడు సర్టిఫికెట్లు చొప్పున బీటెక్ కోర్స్ పూర్తయ్య లోపల 12 సర్టిఫికెట్లు ఇవ్వడం జరుగుతుందని ప్రిన్సిపల్ డాక్టర్ పాండురంగన్ రవి తెలిపారు. ఈ సర్టిఫికెట్ల ద్వారా విద్యార్థులకు హెచ్ సి ఎల్ టెక్ లో కానీ మరియు ఏఇతర సాఫ్ట్వేర్ కంపెనీలలో ఉద్యోగం పొందడానికి ఉపయోగపడతాయని, ఈ శిక్షణ జనవరి 2026 నుండి ఎస్సారైటి కళాశాల క్యాంపస్ కు కంపెనీవారు స్వయంగా వచ్చి శిక్షణ ప్రారంభిస్తారని కంపెనీ హెడ్ యూనివర్సిటీ బిజినెస్ గణేష్ వెంకట రామన్, రీజనల్ హెడ్ అండ్ పార్ట్నర్ సక్సెస్ వినోద్ ఎస్సారైటీ కళాశాల కరస్పాండెంట్ బసిరెడ్డి వీర కళ్యాణ్ రెడ్డి మధ్య ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందని వివరించారు. ఈ సందర్భంగా చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డా. ఏ. వెంకటేశ్వర రెడ్డి,హెచ్.ఓ.డి లు హర్షం వ్యక్తం చేశారు.

## ఇస్కాన్‌లో గీతా జయంతి ఉత్సవాలు



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** స్థానిక కొర్రపాడు రోడ్డులోని రిలయన్స్ మార్ట్ ప్రక్కన వున్న ఇస్కాన్ మందిరంలో భగవద్గీతా జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నామని ఇస్కాన్ ప్రతినిధులు నిరంజన్ గోవింద దాస్, భక్త నాగ దాస్ తెలిపారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో వారు విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ నవంబర్ 30 ఆదివారం, డిసెంబర్ 01 సోమవారం ఇస్కాన్ మందిరానికి మొట్టమొదటిసారిగా మన రాయలసీమకు విచ్చేస్తున్న తెలుగువారి దివ్యమైన వెలుగు శ్రీకృష్ణుడు ఇచ్చిన ఒక ఆశాకిరణం, భగవద్గీత యదాతథం ప్రచారకులు శ్రీమాన్ ప్రణవానంద ప్రభువుల వారు భగవద్గీతా జయంతి సందర్భంగా విచ్చేస్తున్నారని వివరించారు. ఆదివారం శ్రీమాన్ ప్రణవానంద ప్రభువులచే ఆధ్యాత్మిక ప్రవచనాలు, సోమవారం శ్రీమద్భాగవత ప్రవచనము, హరినామ సంకీర్తనము, శ్రీమాన్ ప్రణవానంద ప్రభువులచే భగవద్గీత యదాతథం ప్రత్యేక ప్రవచనాలు వుంటాయన్నారు. అనంతరం గీతా తులాభారం జరగనుందని తెలిపారు. మరిన్ని వివరాలకు 9959810372, 8919048533 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

## పదోన్నతిపై వెళుతున్న వారికి శుభాకాంక్షలు

**కాశినాయన మేజర్‌న్యూస్ :** కాశీనాయన మండలంలో కొంత కాలంగా ఎంపీడీవో గా, మైథిలి మరియు డిప్యూటీ ఎంపీడీవో గా ముజఫర్ రహీం, చేసిన సేవలు మరువలేని అని కాశినాయన మండలం పంచాయతీ సెక్రెటరీ మురళి కృష్ణ అన్నారు. సందర్భంగా శుక్రవారం ఏర్పాటుచేసిన వీడ్కోలు సభలో వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన ప్రతి కార్యక్రమాన్ని అందరం కలిసి విజయవంతంగా చేసేంతవరకు మాకు ముందుండి నడిపించిందని వారు తెలిపారు. అనంతరం డిప్యూటీ ఎంపీడీవో ముజఫర్ రహీం మాట్లాడుతూ, పంచాయతీ సెక్రటరీలు చేసిన పనిని సరిచేస్తూ జిల్లా అధికారులకు ఎప్పటికప్పుడు నివేదికలు పంపించే విషయంలో కంప్యూటర్ ఆపరేటర్ నాగార్జున అలుపెరుగనివారని ఈ సందర్భంగా అన్నారు. మీరు కూడా బాధ్యతగా ఎప్పటికప్పుడు మీ సమాచారాన్ని వెబ్సైట్లో ఉంచుకోవాలని ఆయన తెలిపారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ ఉద్యోగ విషయంలో అందరము సరి సమానమేనని ప్రభుత్వ వ్యవస్థలో పనిచేసే మనమంతా చిన్న చిన్న తప్పులు జరుగుతుంటాయని వాటిని పై అధికారులు సరిచేసుకునే విధంగా మందరిస్తారని దానిని మరో విధంగా భావించకూడదని ఏదైనా మన మంచి కోసమే అని గ్రహించాలని ఆమె అన్నారు. పిఆర్ ఏ ఈ ఈ, బాలపుల్లయ్య మాట్లాడుతూ ఈ సమస్య వచ్చిన ప్రశాంతంగా ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా ఎంపీడీవో మరియు డిప్యూటీ ఎంపీడీవోలు నిమగ్నమై ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.వో .రవికుమార్ ,సీనియర్ అసిస్టెంట్ గుర్రప్ప, గంగనపల్లి సర్పంచ్ ,ప్రభాకర్ రెడ్డి, ఉపాధి ఏపీవో జయ రాములు, టి ఏలు, పంచాయతీ సెక్రెటరీ, డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## కాశినాయన మండల ఎంపీడీవో, డాక్టర్ మైథిలి, డిప్యూటీ ఎంపీడీవో ముజ్ఫర్ రహీం బదిలీలు



## మహిళల భద్రతపై అవగాహన

### సిఐ టి.నరసింహులు




**వేంపల్లె మేజర్‌న్యూస్:** మహిళల భద్రతపై వేంపల్లె సీఐ టి.నరసింహులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం పోలిస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పట్టణంలోనీ శ్రీ చైతన్య ఉన్నత పాఠశాలలో మహిళా బధ్రత, పోక్సో చట్టం ప్రాముఖ్యత, బాలికలు ఎదుర్కొనే మానసిక, శారీరక వేధింపుల పట్ల జాగ్రత్తలు ఎలా తీసుకోవాలో విస్తృతమైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సైబర్ క్రైమ్, సోషల్ మీడియా దుర్వినియోగం, ఆన్లైన్ బధ్రత విషయాలు, వచ్చే ప్రమాదాలను గుర్తించడం, అనుమానస్పద లింక్ లు, అనుచితమైన సందేశాలు వచ్చినప్పుడు వెంటనే పోలిస్ సిబ్బందికి తెలియజేయాలని కోరారు. అలాగే చిన్న వయసులో జరిగే బాల్య వివాహాల వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరించారు. బాలికలు తమ విద్యను పూర్తి చేసుకుని స్వతంత్రంగా ఎదగడం ఎంతో అవసరమన్నారు. పోలిస్ విభాగం తరుపున మహిళలకు ఎల్లవేళలా రక్షణ అందించేందుకు సిద్ధంగా ఉంటారన్నారు. శక్తి యాప్ ద్వారా రక్షణ పొందవచ్చని, ఇది మహిళలకు రక్షణ కవచంలా ఉపయోగ పడుతుందన్నారు. అంతేకాకుండా కాకుండా డయల్ 112, 1098, 1930, 1091, 1973 టోల్ ఫ్రీ నెంబర్ ల ప్రాముఖ్యత, వీటి వినియోగాలపై వివరించారు. సైబర్ క్రైమ్, యాంటీ డ్రగ్స్ నిషేధం పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఇతరులకు అవగాహన కల్పించాలని కోరారు.

## నేడు మున్సిపల్ అత్యవసర సమావేశం

ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ భవనంలో నేడు అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మిదేవి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశంలో అజెండాలోని అంశాలపై ప్రధానంగా చర్చ జరుపుతామని వివరించారు. కావున మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, అధికారులు, సిబ్బంది హాజరు కావాలని తెలిపారు.

## శ్మశాన వాటిక స్థలం, స్మార్ట్ కిచెన్ పనుల పరిశీలన

### ఆర్డీవో చంద్రమోహన్ - కమిషనర్ నరసింహారెడ్డి



**బికోడూరు మేజర్‌న్యూస్ :** గోపవరం మండల పరిధిలో రెవెన్యూ డివిజన్ అధికారి చంద్రమోహన్ మునిసిపల్ కమిషనర్ నరసింహారెడ్డి గోపవరం తాసిల్దార్ త్రిభువన్ రెడ్డి శుక్రవారం గోపవరం మండల పరిధిలో గల స్మశాన వాటిక స్థలాన్ని, పూసలవాడ గవర్నమెంట్ హై స్కూల్ ని నూతనముగా నిర్మాణం చేపట్టిన గోపవరం మండల పరిధిలోని గోపవరం హై స్కూల్ నందు స్మార్ట్ కిచెన్ నిర్మాణం పనులను పరిశీలించారు . నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

## సొంత నిధులతో పైప్ లైన్ ఏర్పాటు

**వేంపల్లె మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాల పరిధిలో వేంపల్లె మండల టిడిపి కన్వీనర్ రామమునిరెడ్డి సొంత నిధులతో త్రాగునీటి పైప్ లైన్ ఏర్పాటు చేశారు. గత కొన్ని రోజులుగా ఆ ప్రాంతంలో పైప్లైన్ పగిలి త్రాగునీరు సరఫరా కాక ప్రజలు ఇబ్బందులు పడ్డారు. దీంతో స్పందించిన కన్వీనర్ రామమునిరెడ్డి కొత్త పైప్ లైన్ ఏర్పాటు చేసి, త్రాగునీరు సరఫరా చేశారు. స్థానిక ప్రజలు కన్వీనర్ సొంత నిధులు, చూపిన చొరవ పట్ల హర్షం వ్యక్తం చేశారు. అలాగే సకాలంలో ప్రజలకు త్రాగునీరు సరఫరా చేయాలని పంచాయతీ సిబ్బందిని కన్వీనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్, పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్, నాయకులు జబిబుల్లా, బాలకృష్ణారెడ్డి, గండికోట శివ తదితరులు పాల్గొన్నారు.



## కష్టపడి పనిచేసే వారికి గుర్తింపు

## వైసిపి గ్రామ కమిటీలు నియామకం



**రాజుపాళెం,మేజర్‌న్యూస్ :** పార్టీ కోసం కష్టపడిన వారినీ గ్రామకమిటీలలో నియామకాలు మాజీ ఎమ్మెల్యే వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నట్లు రాజుపాళెంమండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తెలిపారు శుక్రవారం గోపాయ పల్లె గ్రామంలో జెడ్పిటిసి సభ్యురాలు జీరెడ్డి అంజని కుమారి గ్రామ సర్పంచ్ జీరెడ్డి గోవర్ధన్ రెడ్డి పగిడాల గ్రామంలో మండల వైసీపీ నాయకులు కానాల బలరామిరెడ్డి వెల్లాల దేవస్థానం మాజీ చైర్మన్ కానాల విజయలక్ష్మిల ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ సభ్యులను నియమించారు పార్టీ కోసం కష్టపడి పని చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మెట్టుపల్లె ప్రభాకర్ రెడ్డి ప్రొద్దుటూరు నియోజకవర్గ వైసిపి పంచాయతీరాజ్ విభాగం కన్వీనర్ వెలవలి శేఖర్ రెడ్డి గాదెగూడూరు వెంకటరెడ్డి కొర్రపాడు వైసిపి నాయకులు కూనపులి శ్రీనివాసులు సుదర్శన్ రెడ్డిచంద్రశేఖర్ రెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# వెలసిన వైద్యనాథ మహిమ శుక్రవారం ప్రత్యేక శోభ

### ప్రత్యేక అలంకారంలో శ్రీ వైద్యనాథస్వామి దర్శనం



**వల్లూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలో పుష్పగిరిలోని ప్రసిద్ధ దక్షిణ కాశీ, పంచనదీ క్షేత్రం శ్రీ వైద్యనాథస్వామి ఆలయంలో శుక్రవారం భక్తులు తరలివచ్చారు, స్వామివారికి నిర్వహించిన ప్రత్యేక అలంకారం భక్తులను ఆకట్టుకుంది, ఆభరణాలు, పుష్పాలతో అలంకరించిన వైద్యదైవ స్వరూపుడైన శ్రీ వైద్యనాథస్వామి మహిమాన్వితంగా దర్శనమిచ్చినట్లు ఆలయ అర్చకులు రాజేష్ శర్మ తెలిపారు, ఆరోగ్య ప్రసాదకుడిగా ప్రసిద్ధి చెందిన ఈ క్షేత్రానికి రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు విచ్చేస్తారని, ప్రత్యేకంగా శుక్రవారం రోజున స్వామివారి దర్శనం కోసం ఎక్కువ వస్తారని చెప్పారు, పుష్పగిరి ప్రాంతంలో వెలసిన ఈ పవిత్ర శైవక్షేత్రం సంప్రదాయ, వైదిక పద్ధతుల్లో జరిగే పూజా కార్యక్రమాలతో ప్రత్యేక వైభవాన్ని సంతరించుకుంది, ప్రత్యేక అలంకారం అనంతరం అభిషేకాలు, మహానైవేద్యం, దీపారాధనలు నిర్వహించగా స్వామివారి దివ్యమంగళ రూపం చూసిన భక్తులు ఆనందభాష్పాలతో కటాక్షం దక్కించుకున్నారు, భక్తుల విశ్వాసం, క్షేత్రం యొక్క ఆధ్యాత్మిక శక్తి ఈ ప్రత్యేక దర్శనాన్ని మరింత వైభవంగా నిలిపాయి.

# భగవద్గీత పఠన పోటీల్లో రాష్ట్రస్థాయికి ఎంపిక

### కరస్పాండెంట్ బండ్రెడ్డి చక్రపాణిరెడ్డి హర్షం



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** భగవద్గీత పఠన పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు శ్రీచైతన్య ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బండ్రెడ్డి చక్రపాణిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ప్రొద్దుటూరు శివదర్శనానంద స్పిరిచ్యువల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో వై.కీర్తి, బి.మోక్షిత లక్ష్మి, టి.తారక్ నంద గుప్త, పి.హేమ సాయి స్నిగ్ధ లు రాణించి, రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. అనంతరం కరెస్పాండెంట్ మాట్లాడుతూ ఈ విజయంతో విధ్యార్థుల్లో సాంస్కృతిక, మానసిక, ఆధ్యాత్మిక ప్రతిభకు ప్రోత్సాహం లభించిందన్నారు. పాఠశాల ప్రతిష్ట, విద్యార్థుల వ్యక్తిగత ప్రతిభను రాష్ట్రస్థాయిలో గుర్తింపుగా నిలుపుతుందన్నారు. అలాగే పాఠశాల డైరెక్టర్లు చెతన్ రెడ్డి, చైతన్య రెడ్డి లు విధ్యార్థులను అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో మరింత విజయం సాధించాలని ఆకాంక్షించారు. పాఠశాల మేనేజ్మెంట్, ఉపాధ్యాయుల ప్రయత్నం, విద్యార్థుల కృషి ఫలితమే దీనికి నిదర్శనమన్నారు.

# మహిళా భద్రత పై అవగాహనా సదస్సు



తొండూరు మేజర్ న్యూస్ :-కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, పులివెందుల గ్రామీణ సర్కిల్ పోలీస్ ఇన్స్పెక్టర్ బి. మురళి నాయక్, ఎస్‌డిపిఓ ఎన్. వెంకట రమణ పర్యవేక్షణలో సిబ్బందితో శుక్రవారం మల్లెల గ్రామ మహిళా పోలీసులు తొండూరు మండలంలోని మల్లెల గ్రామంలో మహిళా భద్రతా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో,మహిళలకు వ్యక్తిగత భద్రతా చర్యలు,సైబర్ అవగాహన,మహిళల రక్షణ కోసం వివిధ చట్టాల కింద అందుబాటులో ఉన్న చట్టపరమైన నిబంధనల గురించి అవగాహన కల్పించారు. 112, 181, 1930 టోల్ ఫ్రీ నంబర్ల గురించి కూడా వారికి వివరించారు. వారు ఆత్మవిశ్వాసం,ఇతరుల పట్ల గౌరవం పెంపొందించుకోవడానికి మరియు వేధింపులు లేదా హింసకు సంబంధించిన ఏవైనా సంఘటనలను వెంటనే నివేదించడానికి కూడా ప్రేరేపించారు.ఈ అవకాశాన్ని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# ఉపాధ్యాయులు నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక



**చాపాడు మేజర్‌న్యూస్:** మండలంలో ప్రభుత్వ ఉపాధ్యాయులైన మహిళలు,పురుషులకు వేరువేరుగా త్రోబాల్ మరియు క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నదని మండల విద్యాధికారి రవి శంకర్ తెలిపారు. అందులో భాగంగా నియోజకవర్గ స్థాయికి పంపడానికి మండల స్థాయిలో త్రోబాల్ టీం మహిళా ఉపాధ్యాయినిల ఎంపికలు శుక్రవారం లక్ష్మి పేట జిల్లా పరిషత్ హై స్కూల్‌లో జరిగాయి. మండలంలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులు శుక్రవారం జరిగిన త్రోబాల్ టీం ఎంపికలో పాల్గొన్నారు. మండల విద్యాశాఖ అధికారి వి. రవి శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు క్రీడలు నిర్వహించడం హర్షనీయమని, ఉపాధ్యాయులకు భోధనతోపాటు, క్రీడలు కూడా నిర్వహించడం ఆటవిడుపు అని తెలిపారు. క్రీడలు ఉపాధ్యాయులకు మానసిక ఉల్లాసాన్నీ, శారీరక ధృఢత్వాన్ని తద్వారా బోధనలో చురుకుతనాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఇక్కడ ఎంపికైనటువంటి ఉపాధ్యాయులు నియోజకవర్గస్థాయిలో డిసెంబర్ 13,14 తేదీలలో పాల్గొంటారని. అలాగే శనివారం పురుష ఉపాధ్యాయులకు మండల స్థాయి క్రికెట్ టీం ఎంపికలు లక్ష్మీపేట జిల్లా పరిషత్ హైస్కూల్ జరుగుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా టీచర్లు, లక్ష్మీపేట ప్రధానోపాధ్యాయులు సూర్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి




**కడప టౌన్, మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్ కడప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ నివారణ విభాగం, కడప ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినం డిసెంబర్ 1 తేదీ పురస్కరించుకొని కడప జిల్లాలోని అన్ని స్వచ్ఛంద సేవా సంస్థలు ప్రభుత్వ సంస్థలు అందరితో ఉన్నతస్థాయి సమావేశాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అయినటువంటి డాక్టర్ కె.నాగ రాజు, జిల్లా లెప్రసి ఎయిడ్స్ క్షయ నివారణ అధికారి డాక్టర్ రవిబాబు గరంగోలి (ముగ్గుల) కొవ్వొత్తుల ర్యాలీ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా హైరిస్క్ గ్రూపు వారికి హెచ్ఐవి బాధితులకు ప్రత్యేకమైన కార్యక్రమాన్ని రంగోలి ముగ్గుల పోటీలను నిర్వహించారు. డిసెంబర్ 1న జరగబోయే వరల్డ్ ఎయిడ్స్‌డే నీ ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని ఈ కార్యక్రమానికి జిల్లా సర్వోన్నత అధికారి హాజరవుతారని, సమాజంలో ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని సుఖ వ్యాధులు రక్తదానం గురించి తెలియజేయాలని చెప్పారు. ఈ కార్యక్రమానికి దిశా టీం, సభ్యులు ప్రసాద్ ,ఆనంద్, సాదిక్ ,సీలార్ , అఫ్రోజ్ , టీబీ యూనిట్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు, ఇతర సంస్థలు పాల్గొనడం జరిగింది.

# ప్రొద్దుటూరు టూ టౌన్ పరిధిలో9 మంది పేకాట రాయుళ్లు అరెస్టు..

### రూ. 84,0000 నగదు, 8 మొబైల్ ఫోన్లు స్వాధీనం




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** టూ టౌన్ పరిధిలోని వివేకానంద క్లాత్ మార్కెట్ వెనుకన ఉన్న కంపచెట్ల పొదల్లో పేకాట ఆడుతున్న 9 మందిని అరెస్ట్ చేసినట్లు ప్రొద్దుటూరు టూ టౌన్ సి.ఐ యు.సదాశివయ్య తెలిపారు. వారి నుండి రూ. 84 వేలు నగదు, 8 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు సి.ఐ తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని టూ టౌన్ సి.ఐ హెచ్చరించారు. ఎస్.ఐ రాఘవేంద్ర రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

### రైతు ఉత్పాదక సంస్థలను..

# బలోపేతం చేయాలి

### జిల్లాస్థాయి పర్యవేక్షణ కమిటీ సభ్యులకు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆదేశాలు




**కడప ప్రతినిధి - మేజర్ న్యూస్:** రైతు ఉత్పాదక సంస్థ(ఎఫ్ పి ఓ)లను బలోపేతం చేసే దిశగా సంబందిత శాఖల అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి డిఎంసి సభ్యులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకం అయిన రైతు ఉత్పా దక సంస్థల ఏర్పాటు, యాజమాన్యం అనే అంశంపై జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీ సభ్యుల సమావేశం జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన జరి గింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న రైతు ఉత్పాదక సంఘా ల(ఎఫ్.పి.ఓ.)ను బలోపేతం చేసే దిశగా సంబందిత అనుబంధ శాఖలు కృషి చేయాలని డిఎంసి సభ్యులను ఆదేశించారు. ఉత్పత్తి అనుకూలతలను గుర్తించి, అనుబంధ విభాగాలు, ఇతర వాటాదారుల మద్దతుతో ఆయా ఎఫ్.పి.ఓ.లను అభివృద్ధి చేసేందుకు.. వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ విధా నాన్ని పటిష్టంగా అమలు చేయాలని సూచించారు. జిల్లాలో సేవాదృక్పదంతో నడిచే ఎఫ్.పి.ఓ.ల ఏర్పాటుకు రైతులను ప్రోత్సహించాలన్నారు. మినీ మార్కెట్ గా ఎదిగే అవకాశాలు ఉన్న ఎఫ్ పి వోలను అభివృద్ధి చేసేందుకు వ్యవసాయ శాఖ దృష్టి సారించాలన్నారు. ఈ ఎఫ్.పి.ఓ.ల ఏర్పాటులో గిరిజన, వెనుకబడిన బ్లాక్‌లకు ప్రాధాన్యత ఇస్తూ.. పంటల ఉత్పత్తుల మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, రైతుల ఆర్థిక పరిపుష్టికి సహకారం అందించేలా దృష్టి సారించాలన్నారు. జిల్లాలో ప్రస్తుతం 37 ఎఫ్.పి.ఓ.లు నడుస్తున్నాయని, ఈ నేపథ్యంలో జిల్లాలో అధిక దిగుబడిని ఇస్తున్న నాణ్యమైన అరటి, చీనీ పంటను జిల్లా ప్రధాన ఉత్పాదకంగా గుర్తించి దిగుబడి, మార్కెటింగ్ అభివృద్ధిపై దృష్టి పెట్టాలన్నారు. ఇందుకోసం జిల్లాలోని ఆయా పంటల ఉత్పాదక మండలాలను క్లస్టర్లుగా ఎంపిక చేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో అత్యధిక ఉత్పాద కాలు ఏవైతే ఉన్నాయో.. వాటి మార్కెటింగ్, అమ్మకాలు ప్రజలకు సరళంగా ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో సేంద్రియ ఉత్పత్తులకు అధిక ప్రాధా న్యతను ఇస్తూ, అందుకు అనుగుణంగా ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయాన్ని కూడా కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో.. వ్యవసాయ శాఖ జిల్లా అధికారి చంద్రా నాయక్, ఎల్.డి.ఎం. జనార్ధనం, నాబార్డు ప్రతినిధులు, ఎపిఎంఐపి పిడి వెంకటేశ్వర రెడ్డి, ఉద్యానవన శాఖ డిడి సతీష్ కుమార్, ప్రకృతి సాగు సిపిఎం ప్రవీణ్ కుమార్, పశుసంవర్ధకశాఖ, అనుబంధ శాఖల అధికారులు,బ్యాంకు అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంరక్షణ అవగాహన కార్యక్రమం



**చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్:** కడప జిల్లా యస్. పి. ఉత్తర్వుల మేరకు "మహిళా సంరక్షణ నెల" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఎర్రమాచుపల్లి వద్ద గల సూపర్ -కే గోడౌన్ లో మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం నిర్వహించిన పోలీసు అధికారులు మహిళల భద్రత, స్వీయరక్షణ చర్యలు, అత్యవసర సేవలు, 100/112 వినియోగం పై వివరంగా సూచనలు అందించారు. సోషల్ మీడియాలో జాగ్రత్తలు, ఆన్‌లైన్ మోసాలు, సైబర్ నేరాల నివారణపై మహిళలకు అవగాహన కల్పిస్తూ అపరిచితులపై నమ్మకం ఉంచకుండా, వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవద్దని సూచించారు.మహిళలు ఏవైనా ఇబ్బందులు ఎదుర్కొన్నప్పుడు వెంటనే పోలీసులకు సమాచారమివ్వాలని, చట్టపరమైన సహాయం అందుబాటులో ఉందని అధికారులు వివరించారు. కార్యక్రమంలో మహిళా కార్మికులు సక్రియంగా పాల్గొని తమ సందేహాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యస్. ఐ. శ్రీనివాసులు రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
KADAPA కడప జిల్లా
శనివారం 29 నవంబర్ 2025

# వైకాపా నాయకుడికి వైయస్ మనోహర్ రెడ్డి పరామర్శ



పులివెందుల మేజర్‌న్యూస్: పులివెందుల పట్టణంలోని ప్రశాంత్‌నగర్ కాలనీకి చెందిన వైకాపా నాయకుడు శ్రీరంజన్ రెడ్డి ఇటీవల కాలంలో కాలు విరిగి ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న శ్రీరంజన్‌రెడ్డిని శుక్రవారం మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ ఉపాధ్యక్షుడు, కౌన్సిలర్ పార్నపల్లె కిషోర్, కో ఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి, శీను యాదవ్, చెర్లోపల్లి శ్రీనివాస రెడ్డి, గంగరాజు లు ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితులు అడిగి కనుక్కొని అదే రెపడవద్దని వైకాపా పార్టీ అండగా ఉంటుందని ఆయనకు భరోసా ఇచ్చారు. బాగా విశ్రాంతి తీసుకొని తొందరగా కోలుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలోని పాత ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ ఇంచార్జ్ వైస్ చైర్మన్ మనోహర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే విద్యా ప్రదాత. భారత దేశంలో సూద్ర కులాల కోసం మొట్టమొదటిగా 1840లో స్కూలు కట్టించారన్నారు లక్షలాదిమంది ప్రజల్లో జ్యోతిరావు పూలే మంచి పేరు సంపాదించారన్నారు. ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలి అన్నారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఆఫీస్ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చిన్నప్ప దూదేకుల సంఘం రాష్ట్ర వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు రసూల్. వైఎస్ఆర్సిపి పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చంద్రమౌళి బ్యాటరీ ప్రసాద్ చెన్నకేశవులు,సంపత్ భాస్కర్ రెడ్డి కృష్ణమూర్తి, ఫక్రుద్దీన్ కోళ్ల భాస్కర్ శ్రీరాములు ఖాదర్ కో ఆప్షన్ మెంబర్ చంద్రమౌళి కనక రాయుడు, రాముడు బాలుడు గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతి రావు పూలే 136 వ వర్ధంతి




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని గీతాశ్రమం వీధిలో వున్న బి.సి. ప్రజా చైతన్య సమాఖ్య కార్యాలయంలో శుక్రవారం సమాఖ్య అధ్యక్షులు బొర్రా రామాంజనేయులు ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతి రావ్ పూలే 136వ వర్దంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి గౌరవ సభ్యులు ఘన నివాళి సమర్పించారు. ఈ సందర్భంగా సమాఖ్య అధ్యక్షులు మాట్లాడుతూ జ్యోతి రావు పూలే సామాజిక కార్యకర్త, సంఘ సంస్కర్త రచయిత అని, ఆయన అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని గుర్తు చేశారు. సమాజంలో పేదలు, మహిళలు, మరియు అణగారిన వర్గాల విద్య, సంక్షేమం కోసం కృషి చేశారని కొనియాడారు. పూలే బాలికల కోసం మొదటి పాఠశాలను 1848లోనే పూణేలో ప్రారంభించి, పాఠశాల విద్యను బ్రాహ్మణుకే కాక అణగారిన అన్ని వర్గాల వారికి విద్య నందించే ప్రయత్నం చేశారని వివరించారు. ఈ కార్యక్రమంలో బీసీ ప్రజా చైతన్య సమాఖ్య ప్రధాన కార్యదర్శి దేవేంద్రుడు, కోశాధికారి మడకా సంటెయ్య, గౌరవ సలహాదారు గుంగుమల్ల నాగయ్య, ఉపాధ్యక్షులు పి. ప్రతాప్ నాయుడు, జి.సి. పుల్లయ్య, కార్యదర్శి దస్తగిరి, సంయుక్త కార్యదర్శులు బత్తల శ్రీనివాసులు, తుపాకుల చౌడయ్య పాల్గొన్నారు.

# సామాజిక అసమానతలను ఛేదించిన కాంతి రేఖ జ్యోతిరావు పూలే

## మహాత్మా జ్యోతిరావు పూలే 135 వర్ధంతి సందర్భంగా నివాళులు - బీఎస్పీ జిల్లా ఇంచార్జి డియస్ జయరామ్

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** తొలి సామాజిక విప్లవకారుడు జ్యోతిరావు పూలేనని బీఎస్పీ జిల్లా ఇన్చార్జి డీఎస్ జయరామ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన దువ్వూరులోని బిఎస్పీ కార్యాలయం నందు డీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి బేబీ ఆధ్వర్యంలో మహాత్మా పూలే 135 వర్ధంతి సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిఎస్ జయరామ్ మాట్లాడుతూ సామాజిక అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేసిన జ్యోతిరావు గోవిందరావు పూలే జీవితం ప్రపంచానికే ఆదర్శ మన్నారు. అణగారిన, అణచివేతకు గురైన బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఆత్మ స్థైర్యం కల్పించి వారి సాధికారత కోసం కృషి చేసిన మహనీయుడు పూలే అని తెలిపారు. విద్య వివక్ష, పేదరికం, ఆర్థిక అసమానత్వం నిర్మూ లించడానికి ఎంతో కృషి చేశారన్నారు. కుల, మత రహిత సమాజ నిర్మాణానికి ఎనలేని కృషి చేశారన్నారు.విద్యా, ఉద్యోగ, ఆర్టిక, రాజకీయ రంగాలలో బడుగు బలహీన వర్గాలవారు ఉండాలని రాజ్యాంగంలో పొందుపరిచారు. అటువంటి మహనీయుని బాటలో ప్రతి పౌరుడు నడవాలని ఆయన ఆశయాలను కొనసాగించాలన్నారుకొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ మండల కార్యదర్శి బొంతపల్లి మునిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బేబీ, మండల కోశాధికారి సి. వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు



# జగన్ పాలనలో వ్యవసాయ రంగం నిర్వీర్యం : బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి శశిభూషణ్ రెడ్డి

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** గత జగన్ పాలనలో వ్యవసాయ రంగం నిర్వీర్యం అయిందని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి వంగల శశిభూషణ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన ప్రొద్దుటూరు కు విచ్చేశారు. ముందుగా స్థానిక మైదుకూరు రోడ్డు లోని ఆర్టీసి బస్టాండ్ వద్ద మహాత్మా జ్యోతి రావ్ పూలే వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం వైఎంఆర్ కాలనీలోని బిజెపి పట్టణాధ్యక్షులు 1 నరేంద్ర రావ్ కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం రైతాంగాన్ని విస్మరించి, వ్యవసాయాన్ని నట్టేట ముంచిందని వివరించారు. గత ప్రభుత్వంలో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసి పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తామని తెలిపి, నిధుల కేటాయింపే చేయలేదని దుయ్యబట్టారు. కడప జిల్లాలో రైతులు అధికంగా పండ్ల తోటల పెంపకం చేస్తారని, ఈ రైతులకు డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు గతంలో 90 శాతం సబ్సిడీ తో, ఎస్సీలకు 100 శాతం సబ్సిడీ తో అందిస్తే వైసీపీ ప్రభుత్వం ఈ సబ్సిడీ 70 శాతానికి తగ్గించిందని, పిఎం రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకాన్ని కూడా గత పాలనలో జగన్ రాష్ట్ర ప్రభుత్వ వాటా జమచేయక నిర్వీర్యం చేశారని, పిఎం పసల్ బీమా యోజన పథకాన్ని కూడా వైసీపీ ప్రభుత్వం అటకెక్కించిందని వివరించారు. సామ్ అనే పథకం క్రింద కేంద్రం అందించే వ్యవసాయ పనిముట్లను ఆర్బీకేల ద్వారా వైసీపీ అనూనయులకే అందించారని దుయ్యబట్టారు. గత ప్రభుత్వ పాలనలో బిజెపి కిసాన్ మోర్చా పోరాటాల ఫలితంగానే రైతులకు పంట కొనుగోలు మొత్తాన్ని 3 నుంచి 6 నెలలకు అందించారని వివరించారు. ప్రస్తుతం ఎన్డీయే ప్రభుత్వంలో కేవలం వారం రోజులకే ఈ మొత్తం అందుతోందని, వైసీపీ నిర్వీర్యం చేసిన పథకాలు పునరుద్ధరించబడ్డాయని స్పష్టం చేశారు. జగన్ కు గత 5 సంవత్సరాలు అధికారంలో వుంటే గుర్తు రాని రైతులు నేడు గుర్తుకు రావడం హాస్యాస్పదంగా వుందన్నారు. ప్రజలు నిజానిజాలు గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి భాను ప్రకాష్ రెడ్డి, ప్రొద్దుటూరు అర్బన్ వన్ మండల అధ్యక్షుడు వంకదార నరేంద్రరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి చెన్నమోహన్ పట్టణ కార్యదర్శి హరికృష్ణ, సీనియర్ నాయకులు శివకుమార్, భూమిరెడ్డి బాస్కర్ రెడ్డి, చలపతిరావు, ఎస్సీ మోర్చా వెంకటరమణ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు ఎం కుమారి, ఉపాధ్యక్షురాలు రెడ్డి ప్రసన్న, బొల్లవరం ప్రసన్న వెంకటేశ్వర స్వామి కమిటీ సభ్యులు శివనాగిరెడ్డి, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# నేటి నుంచి కడప బాలోత్సవ సందడి

**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** బాల్యంలోని మధురిమలను తన మనోఫలకంపై జీవితకాలం గుర్తుంచుకునే రెండు రోజుల చిన్నారుల పండుగ బాలోత్సవం శనివారం ప్రారంభం అవుతోందని నిర్వాహకులు వెల్లడించారు. కడప జిల్లా బాలోత్సవ అధ్యక్షులు జి. గోపాల్ , గౌరవాధ్యక్షులు నాగముని రెడ్డి , ప్రధాన కార్యదర్శి, బి. రాజశేఖర్ రాహుల్ , కోశాధికారి, ఎస్. సాయి సునీతా దేవి ఈ సందర్భంగా మాట్లాడుతూ కడప మరియాపురం, సెయింట్ జోసఫ్ బాలికల పాఠశల వేదికగా జరిగే కడప బాలోత్సవం మూడవ పిల్లల పండుగకు దాదాపు 6 నుంచి నుండి 8 వేల మంది బాలబాలికలు హాజరయ్యే అవకాశం ఉందని వివరించారు. అందుకు తగ్గట్లు వివిధ కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశామన్నారు. ముఖ్య అతిథులుగా కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి,ఎంఎల్‌సి రాంగోపాల్ రెడ్డి,కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి, డిఆర్‌ఓ విశ్వేశ్వర నాయుడు, డిఇఓ షంషుద్దీన్ రానున్నారని తెలిపారు. సృజనని పెంచే చిత్రలేఖనం,వ్యాసరచన, వక్తృత్వ పోటీలు, సంప్రదాయ, శాస్త్రీయ నృత్యాలు, ఆట పాటలు, కథలు పిల్లలు స్వేచ్ఛగా వారి ఆలోచనలను అభిప్రాయాలను వ్యక్తం చేసే కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ నెల 29, 30 తేదీల్లో రెండు రోజుల పాటు నిర్వహించే ఈ కార్యక్రమాలకు అల్పాహారం, భోజన సౌకర్యంతో పాటు, ప్రతిభావంతులకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేస్తామన్నారు.

# కాంగ్రెస్ పార్టీని విజయపథంలో నడిపించడమే లక్ష్యం

## కన్యాకుమారి ఎంపీ హెచ్ విజయ్ వసంత్



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ పార్టీని విజయపథంలో నడిపించడం తమ లక్ష్యమని కన్యాకుమారి ఎంపీ హెచ్ విజయ వసంత్ వెల్లడించారు. శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎస్ ఇర్ఫాన్ భాషా ఆధ్వర్యంలో ఆయన కాంగ్రెస్ పార్టీ శ్రేణులను కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేసే దిశగా నియామకాల ప్రక్రియను పర్యవేక్షించేందుకే రాహుల్ గాంధీ సూచనల మేరకు సంఘటన సృజన కార్యక్రమాన్ని చేపట్టినట్లు, మండల క్షేత్రస్థాయి నుండి నాయకులు అభిప్రాయాల ఆధారంగా డిసిసి ఎన్నిక నిర్వహించనున్నట్లు తెలిపారు. దేశంలో కాంగ్రెస్ పార్టీని విజయపథంలో నడిపించడం తమ లక్ష్యమని వెల్లడించారు. తన పర్యటన పూర్తిగా డిసిసి నియామకంపై నాయకులను కార్యకర్తలను కలుసుకోవడానికేనని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు విజయ జ్యోతి మాట్లాడుతూ గురువారం నుండి కాంగ్రెస్ పార్టీ సంఘటన సృజన కార్యక్రమాన్ని జిల్లాలో ప్రారంభించినట్లు ఆమె తెలిపారు. అందులో భాగంగా శుక్రవారం ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు రాహుల్ గాంధీ సూచనల మేరకు డిసిసి అభ్యర్థిగా సరైన నాయకుల ఎంపిక ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు నాయకుల అభిప్రాయాలతో జిల్లా అధ్యక్షుల ఎంపిక జరుగుతుందని వివరించారు ప్రస్తుత ప్రభుత్వం ప్రజలను రైతులను పూర్తిగా విస్మరిస్తోందని విమర్శించారు ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పనిచేస్తుందని ఆమె స్పష్టం చేశారు అనంతరం ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ఇర్ఫాన్ భాషా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న సంఘటన సృజన కార్యక్రమం ప్రధాన ఉద్దేశం డిసిసి పదవిని పారదర్శకంగా ఎన్నుకోవడమేనని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన నాయకులు, కార్యకర్తలు బీసీసీ పదవికి దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. డిసిసి అధ్యక్షులుగా ఎన్నుకునేందుకు ప్రస్తుత అధ్యక్షురాలు విజయ జ్యోతి కి తమ పూర్తి మద్దతు ఉందని స్పష్టం చేశారు జిల్లాలో పార్టీకి సంబంధించి కొన్ని సమస్యలు ఉన్నాయన్న విషయాన్ని ఆయన అంగీకరించారు రాహుల్ గాంధీని ప్రధానిగా వైఎస్ షర్మిలను సీఎంగా చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఆయన వెల్లడించారు ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
KADAPA కడప జిల్లా
శనివారం 29 నవంబర్ 2025

# జ్యోతి రావ్ పూలే బాటలో నడవాలి

## టీడీపీ పట్టణాధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరూ మహాత్మ జ్యోతి రావ్ పూలే బాటలో నడవాలని పట్టణ టిడిపి అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్ తెలిపారు. శుక్రవారం స్థానిక మైదుకూరు రోడ్డు లోని ఆర్టీసి బస్టాండ్ వద్ద ఉన్న పూలే విగ్రహానికి పూలే 135వ వర్ధంతి సందర్భంగా ఆయన పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ జ్యోతి రావ్ పూలే బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, మహిళల విద్య కోసం కృషి చేశారని వివరించారు. సమసమాజ స్థాపనే ధ్యేయంగా పనిచేశారని బ్రహ్మణుల ఆధిపత్య ధోరణికి వ్యతిరేకంగా పోరాడారని వివరించారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు చల్లా రవిశంకర్ యాదవ్, మాదాసు మురళీ, కృష్ణయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతపై విస్తృత అవగాహన

## పెండ్లిమర్రి ఎస్సై మోహన్ కుమార్ గౌడ్



**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** జిల్లా ఎస్పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ గారి ఆదేశాల మేరకు పెండ్లిమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో 'మహిళా భద్రత' పై ఆటోల ద్వారా విస్తృతంగా అవగాహన కల్పిస్తున్న పెండ్లిమర్రి ఎస్.ఐ మోహన్ కుమార్ గౌడ్, సిబ్బంది జిల్లా ఎస్పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ గారి ఆదేశాల మేరకు పెండ్లిమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్.ఐ మోహన్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో సిబ్బంది 'మహిళా భద్రత' పై ఎమర్జెన్సీ టోల్ ఫ్రీ నెంబర్లను సూచిస్తూ ఆటోలకు పోస్టర్లు ఏర్పాటు చేశారు. ఆపద సమయాల్లో తక్షణ సహాయం కోసం అందుబాటులో ఉన్న ముఖ్యమైన హెల్ప్‌లైన్ నంబర్లను వాటిపై ముద్రించారు. అత్యవసర పరిస్థితుల్లో టోల్ ఫ్రీ నెంబర్లకు కాల్ చేసి తక్షణ పోలీస్ సాయాన్ని పొందవచ్చని గ్రామాలలోని మహిళలకు సూచిస్తున్నారు.

# లక్ష్మీ ప్రవల్లికకు డాక్టరేట్. ప్రకటించిన వై. వి. యు



**వై వి యు, పెండ్లిమర్రి : మేజర్ న్యూస్ :** యోగివేమన విశ్వవిద్యాలయ వైఎస్సార్ ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ స్కాలర్ ఆర్.లక్ష్మీ ప్రవల్లిక కు వై వి యు డాక్టరేట్ ను ప్రకటించింది. స్కాలర్ లక్ష్మీ ప్రవల్లిక ఆ శాఖ సహ ఆచార్యులు డా. ఆర్.ప్రదీప్ కుమార్ రెడ్డి పర్యవేక్షణలో "ఎ కాంప్రహెన్సివ్ ఫ్రేమ్ వర్క్ ఫర్ బ్రెయిన్ ట్యూమర్ సెగ్మెంటేషన్ యూజింగ్ ఆప్టిమైజ్డ్ క్లస్టర్ ఆల్గారిథమ్ అండ్ డీప్ ఎన్కోడర్- డీకోడర్ ఆర్కిటెక్చర్ విత్ డైస్ లాస్ "అనే అంశంపై పరిశోధన చేసి సిద్ధాంత గ్రంధాన్ని విశ్వవిద్యాలయానికి సమర్పించారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి మార్గదర్శకం మేరకు నియమితులైన పరీక్ష కుల బోర్డు అలానే వైవా వోస్ కమిటీ సిఫార్సుల ఆధారంగా లక్ష్మీ ప్రవల్లిక థీసిస్ డాక్టరేట్ నకు అర్హత ఉన్నట్లు ప్రకటించారు. ఈ మేరకు విశ్వవిద్యాలయ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య కె.ఎస్.వి కృష్ణారావు స్కాలర్ లక్ష్మీ ప్రవల్లికకు పీహెచ్డీ నోటిఫికేషన్ ను ప్రకటించారు. ఈమె రాసిన రీసెర్చ్ పేపర్లు అంతర్జాతీయ జర్నల్స్ లో ప్రచురితమయ్యాయి. డాక్టరేట్ అందుకున్న సందర్భంగా డాక్టరేట్ గ్రహీత ను అధ్యాపకులు, స్కాలర్లు, విద్యార్థులు అభినందించారు.

# ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించండి

## డిఐఈపిసి సమీక్ష సమావేశంలో కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

**కడప ప్రతినిధి - మేజర్ న్యూస్ :** జిల్లాలో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ.. నూతన పరిశ్రమల స్థాపనకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను సూచించారు. శుక్రవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్ నందు జిల్లా పారిశ్రామిక ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ (డిఐఈపిసి)సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ... జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసి.. మరింత విస్తృత పరిచేందుకు అన్ని అనుబంధ శాఖలు సమన్వయంతో జిల్లా ఆర్థిక ప్రగతికి తోడ్పాటునివ్వాలని సూచించారు. రాష్ట్రంలో పారిశ్రామిక పెట్టుబడుల ప్రోత్సాహకాన్ని పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. అదే దిశగా జిల్లాలో కూడా పారిశ్రామిక రంగాన్ని మరింత పటిష్టం చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన ఇండస్ట్రియల్ పాలసీకి అనుగుణంగా జిల్లా ఆర్థిక అభివృద్ధికి దోహదపడేలా.. జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి, ఔత్సహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం అందివేయాలన్నారు. కొత్తగా పారిశ్రామిక రంగంలోకి అడుగిడాలనుకున్న వారికి ఆర్థిక ప్రాత్సాహకాన్ని అందించేలా బ్యాంకర్లతో సమన్వయం చేసుకొని ముందుకెళ్లాలన్నారు. పారిశ్రామిక అభివృద్ధి పాలసీ (ఐ.డి.పి.) 2024-29 ద్వారా ఎస్సి, ఎస్టీ కేటగిరికి సంబంధించి 5 ట్రాన్స్పోర్ట్ వాహనాల ఇన్వెస్ట్మెంట్ సబ్సిడీ కింద రూ 67.08 లక్షల రాయితీ మంజూరుకు కమిటీ ఆమోదం తెలుపగా.. మహిళల ప్రత్యేక ప్యాకేజీ కింద ఒక పరిశ్రమకు రూ. 70.93 లక్షలు విడుదలకు ఆమోదం తెలపడమైనదన్నారు. అలాగే వివిధ పరిశ్రమలకు సంబంధించి వివిధ రాయితీల కింద రాయితీ మొత్తం మంజూరుకు ఆమోదం తెలిపారు. ఈ మేరకు పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సంబందిత వివరాలను సమావేశంలో కలెక్టర్‌కు వివరించగా.. ఆయాఅంశాలపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జిఎం చాంద్ బాషా, ఏపీఐఐసీ జెడ్ ఏం శ్రీనివాసమూర్తి, లీడ్ బ్యాంకు మేనేజర్ జనార్ధన, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫాక్టరీస్ చిన్నా రావు, సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, డిడిఆర్ఎఫ్ అధికారులు, డిటిఓ అధికారులు, వాణిజ్య పన్నుల శాఖ, ఏపీఎస్ పిడీసీఎల్ శాఖల అధికారులు, ఏపీఐఐసీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# స్లీప్ వెల్ బ్రాండ్ అగరు బత్తులు వాడరాదు

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** ఆషికాష్ కంపెనీ తయారు చేసే స్లీప్ వెల్ బ్రాండ్ అగరు బత్తులు వాడరాదని.ఆ అగర్బత్తిలలో మేపర్ ఫ్లూత్రిన్ అనే ప్రాణాంతకమైన పురుగుమందు అవశేషాలు ఉన్నట్లు ల్యాబ్ ద్వారా వెల్లడించడమైందని మైదుకూరు వ్యవసాయ శాఖ ఏడి ఎం.కృష్ణమూర్తి తెలిపారు. శుక్రవారం మైదుకూరు పట్టణంలోని కడప రోడ్డులో గల కేశవ ఏజెన్సీస్, నంద్యాల రోడ్డు కరిముల్లా ఏజెన్సీస్‌లల్లో ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి ఆషికాష్ కంపెనీ తయారు చేసే స్లీప్ వెల్ అగరు బత్తులు అమ్మకాలు మరియు వాటి నిల్వలు గుర్తించడం జరిగింది. అనంతరం ఏడి కృష్ణమూర్తి మాట్లాడుతూ ఆషికాష్ కంపెనీ స్లీప్ వెల్ అగరు బత్తులలో ప్రాణాంతకమైన మేపర్ ఫ్లూత్రిన్ అనే పురుగు ముందు అవశేషాలు ఉన్నట్లుగా ల్యాబ్ ద్వారా నిర్ధారణ అయిందని కావున ప్రజానీకం ఈ కంపెనీకి సంబంధించిన అగరు బత్తులను (లావెండర్ ఆహ్లాదకరమైన ధూపం కర్రలు) వాడరాదని తద్వారా శ్వాస కోశ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని చివరిగా ప్రాణానికి ముప్పు వాటిల్లుతుందని కావున యావత్ ప్రజానీకం దీని బారిన పడకూడదని ఆయన ప్రజలను ఉద్దేశించి తెలిపారు. మండల వ్యవసాయ అధికారి ఈ.బాలగంగాధర్ రెడ్డి పాల్గొన్నారు.



# రైతన్న మీకోసంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది

**లింగాల మేజర్‌న్యూస్ :** లింగాల మండలంలోని మురారి చింతల, కోమన్నుతల వ్యవసాయ శాఖ సిబ్బందితో కలిసి రైతన్న మీకోసం కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది.పాల్గొని రైతులకు ప్రకృతి వ్యవసాయం మీద అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని విజిట్ చేయడానికి కడప జిల్లా నుంచి స్పెషల్ ఆఫీసర్ పిడి,వెంకటేశ్వర రెడ్డి, మాట్లాడుతూ ప్రతి రైతు కనీసం ఎకరాయిన ప్రకృతి వ్యవసాయం చేసి మన ఆరోగ్యాలు కాపాడుకొనే అవసరం ఎంతైనా ఉందని ఆయన రైతులకు వివరించారు. అలాగే రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన పంటలకు ప్రత్యేక ధరలు మార్కెట్ సదుపాయం కేటాయించాలని, ప్రకృతి వ్యవసాయ రైతులకు ప్రభుత్వపరంగా రాయితీలు అందించాలని రైతుల తరఫున కోరడం జరిగింది. ఈ విషయంపై స్పందించిన స్పెషల్ ఆఫీసర్ జిల్లా కలెక్టర్ తో మాట్లాడి భవిష్యత్ కార్యాచరణ గురించి ప్రకృతి వ్యవసాయ రైతులకు మేలు చేసే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని సమాధానం ఆయన ఇవ్వడం జరిగింది. అలాగే లింగాల మండలించార్జ్ జయ నాయక్ మాట్లాడుతూ సిబ్బంది రైతులతో కలసి ద్రవ జీవామృతం, ఫిష్ అమినో ఆసిడ్, బీజామృతం తయారు చేయించి, డెమో చేయడం జరిగింది. ఈ ఇన్పుట్స్ తయారీకి కావలసిన పదార్థాలు, ఎన్ని రోజుల్లో ఈ ఇన్పుట్స్ తయారవుతాయి, వీటి యొక్క ఉపయోగాలు గురించి రైతులకు తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసులు రెడ్డి, విఆర్వోల రామాంజనేయులు, ఎంఐఓ, నాగేష్,ఆర్ బి కే సిబ్బంది. ఏఈఓ హరి శిల్పా వి హెచ్ ఎ, సహబుద్దీన్ వెటర్నరీ అసిస్టెంట్ వలి, ఐ సి ఆర్ పి లు పివి రమణ, బాదుల్లాబి, కాసింబి, లీడ్ ఫార్మర్ నారాయణరెడ్డి, శోభ, నాగేంద్రమ్మ, ఫార్మర్ సైంటిస్ట్ జనార్దన్ రాజు, రైతులు పాల్గొన్నారు.



# ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలి



**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** పాతకడప యు.పి.హెచ్.సి., మాసాపేట సచివాలయం పరిధిలో స్థానిక మసాపేట ప్రాంతంలో దోమలు వృద్ధిచెందకుండా ఫ్రైడే డ్రైడే కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు.ఈ సంధర్భంగా వైద్య సిబ్బంది మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ పరిసరప్రాంతాలలో 2 రోజులకంటే నీరు నిల్వలేకుండా చూచుకోవాలని సూచించారు. కాచి చల్లార్చిన నీటిని వాడాలని చెప్పారు .వారానికి ఒకసారి ప్రతి శుక్రవారం ఇంటిలోని నీరు నిల్వ ఉన్న మంచినీటి బానలు, తొట్లు, కూలర్లు,ఫ్రిజ్లు,ట్యాంక్స్ తదితరాల వాటిలో నీటిని తొలగించి అరబెట్టాలని తెలిపారు.రాత్రిపూట నిద్రించే సమయంలో దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలన్నారు.కలుషితం లేని నీటి నాణ్యత ,ఆహార నాణ్యత పాటించాలని తెలిపారు.పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యానికి భద్రత అని తద్వారా అంటువ్యాదులైన మలేరియా, డెంగ్యూ,చికెన్ గున్యా తదితర వాటి నుండి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ఫ్రైడే డ్రైడే పైన ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ మోహన్, ఏఎన్ఎం కళావతి ఆశా కార్యకర్తలు గుడిమె పుష్పలత, స్వప్న,విజయ,సీతమ్మ,ప్రజలు పాల్గొన్నారు

# కూటమి ప్రభుత్వంతోనే రైతు సంక్షేమం, అభివృద్ధి సాధ్యం

**బి.కోడూరు, మేజర్‌న్యూస్ :** కాశినాయన మండలంలోని అమగంపల్లె గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రితీష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతే రాజు, రైతు దేశానికి వెన్నెముక, ఆ రైతే లేకుంటే జీవన మనుగడ లేదు , అలాంటి రైతుల సమస్యలను తీర్చే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం రైతన్న మీకోసం కార్యక్రమంతో పల్లె పల్లె తిరిగి రైతుల సమస్యలను తెలుసుకొని ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా రాజకీయ ప్రముఖులు మరియు వ్యవసాయ అధికారులు ఉన్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీమతి సుప్రజ, వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి ,సొసైటీ అధ్యక్షుడు బంగారు గురువు రెడ్డి , వ్యవసాయ శాఖ ఏడి మురళీధర్ రెడ్డి, ఏవో, తెలుగుదేశం పార్టీ నాయకులు , విజయ్ రెడ్డి ,లక్కిరెడ్డి శ్రీనివాసరెడ్డి , వెంకటరామిరెడ్డి ,పోల్ రెడ్డి, కృష్ణారెడ్డి, ఇతరులు పాల్గొన్నారు



# విత్తనోత్పత్తి చేసే రైతులు కంపెనీలు,అగ్రిమెంట్ తప్పనిసరి

ఆర్గనైజర్ దగ్గర నుంచి అగ్రిమెంట్లు తీసుకున్న తర్వాత పంటసాగు చేయవలెను రైతన్న మీకోసం లో మండల వ్యవసాయ అధికారి అమర్నాథ



**దువ్వూరు, మేజర్‌న్యూస్:** మండలంలో విత్తనోత్పత్తి చేసే రైతులు, కంపెనీ ఆర్గనైజర్ల దగ్గర నుంచి అగ్రిమెంట్లు తప్పకుండా తీసుకోవాలని, తీసుకున్న తర్వాతనే పంటను సాగు చేయాలని మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా చింతకుంట గ్రామం, మీర్జాగాని పల్లె గ్రామంలో వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి రైతుల సూచనలిస్తూ జొన్న,మొక్కజొన్న, సజ్జ పంటలు విత్తనోత్పత్తి కింద సాగు చేసే రైతులు కంపెనీలు మరియు ఆర్గనైజర్ల ద్వారా అగ్రిమెంటు తీసుకున్న తర్వాతే సాగు చేయాలని కంపెనీలు చెప్పే విధంగా దిగుబడి పొందలేకపోయినా చట్టరీత్యా రైతు నష్టపరిహారం పొందేదానికి వీలుంటుంది.ప్రభుత్వం తెలియజేసిన పంచ సూత్రాలను రైతులకు వివరించి డిసెంబర్ ఐదో తారీకు నుంచి రబీ పంటకాలంలో సాగుచేసిన మినుము మొక్కజొన్న జొన్న వేరుశనగ ఎండ కారు వరి మరియు ఇతర పంటలు పంట నమోదు చేసుకునే అవకాశం ఉందని త్వరలోనే ఆ పంటలకు బీమా చేసుకునే అవకాశం కూడా వస్తుందని ప్రభుత్వ పథకాలు అందిపుచ్చుకొని పెట్టుబడి తగ్గించి అధిక దిగుబడి సాధించి రైతన్న ముందుకు సాగాలని సూచించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు నగేష్, మరియు రైతులు పాల్గొన్నారు.

## ఏపి ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శిగా భూమిరెడ్డి శ్రీనాథ్ రెడ్డి



కడప, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శిగా భూమిరెడ్డి శ్రీనాథ్ రెడ్డి ని విజయవాడలో జరిగిన కార్యవర్గ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏపీ యూడబ్ల్యూజె రాష్ట్ర అధ్యక్షుడు సుబ్బారావు, ఐజెయూ సెక్రెటరీ జనరల్ సోమ సుందర్, ఏపి ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర మహాసభతో పాటు నూతన కమిటీ ఎన్నిక జరిగింది. ఉమ్మడి కడప జిల్లా నుంచి కే టీవీ ఎడిటర్‌గా ఉన్న భూమి రెడ్డి శ్రీనాథ్ రెడ్డి ని రాష్ట్ర కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ ను బలోపేతం చేయడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ప్రెస్ అకాడమీ సహకారంతో ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు వృత్తి నైపుణ్య తరగతుల నిర్వహణకు ప్రయత్నం చేస్తానని, తన నియామకానికి సహకరించిన పూర్వ రాష్ట్ర కార్యదర్శి రామసుబ్బారెడ్డి, ఏపియూడబ్ల్యూజె జిల్లా అధ్యక్షుడు బాలక్రిష్టారెడ్డి, కార్యదర్శి శ్రీనువాసులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెంకటరెడ్డి లతో పాటు ఇతర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## దువ్వూరులో, ఎస్ఐ ధనుంజయుడును కలసిన టీడీపి నాయకులు రామ్మోహన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దువ్వూరు పోలీస్ స్టేషన్‌కు ఇటీవల బదిలీపైవచ్చిన ఎస్ ఐ ధనుంజయుడుని దువ్వూరు ప్రాథమిక సహకార సొసైటీ చేర్మెన్ పోలు రామ మోహన్ రెడ్డి,టీడీపీ నాయకులు గంగిరెడ్డి గారి భాస్కర్ రెడ్డి కలసిసన్మానించడం జరిగినది. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఎస్సై ధనుంజయుడు ను వారు కలిసి పూలమాలవేసి, సాలువతో ఘనంగా సన్మానించారు.

# స్లీప్ వెల్ బ్రాండ్ అగరబత్తులు వాడరాదు

ఆయా దుకాణాల్లో ఆకస్మిక తనిఖీ చేసిన ఏడిఏ ప్రభాకర్ రెడ్డి



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** ఆశీకాష్ సంస్థ తయారు చేసే స్లీప్ వెల్ బ్రాండ్ అగరబత్తులు వాడరాదని పులివెందుల వ్యవసాయ శాఖ ఏడి ప్రభాకర్ రెడ్డి వెల్లడించారు. శుక్రవారం స్థానిక వ్యవసాయ అధికారి శివశంకర్ రెడ్డితో కలిసి ఆయా దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆ సంస్థకు చెందిన అగరబత్తుల్లో ప్రాణాంతకమైన మేపర్ ఫ్లూత్రిన్ పురుగు మందు అవశేషాలు ఉన్నట్లు ల్యాబ్ ద్వారా నిర్ధారణ అయినట్లు తెలిపారు. ప్రజలు వీటిని వాడకుండా జాగ్రత్తలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే దుకాణదారులు వీటిని అమ్మితే క్రిమి సంహారక చట్టం ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పేద విద్యార్థులకు బంగారు భవిష్యత్తుకు కూటమి ప్రభుత్వం కృషి

నియోజకవర్గ కోఆర్డినేటర్ దేరంగుల జగదీష్



ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : పేద విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని జనసేన పార్టీ జమ్మలమడుగు నియోజకవర్గ కోఆర్డినేటర్ దేరంగుల జగదీష్ అన్నారు. శుక్రవారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రతిభావంతమైన విద్యార్థులకు ఉన్నత లక్ష్యాలను చేరుకునే దిశగా కూటమి ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పబ్లిక్ సర్వీస్ కమిషన్ కోచింగ్ అవకాశాన్ని విద్యార్థులు తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు అత్యుత్తమ ప్రమాణాలతో ఈ కోచింగ్‌ను ఉచితంగా అందుబాటులోకి తీసుకొచ్చిన ప్రభుత్వాన్ని ఆయన అభినందించారు. విజయవాడలో గొల్లపూడి లోని బీసీ భవన్ లో ఉన్న ఆంధ్రప్రదేశ్ స్టడీ సర్కిల్లో ఈ శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన అభ్యర్థులు గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి డిగ్రీ పూర్తి చేసి ఉండి కుటుంబ వార్షిక ఆదాయం రూ.2 లక్షల లోపు ప్రస్తుత నిబంధనల ప్రకారం అర్హతలు కలిగి ఉండాలన్నారు. స్క్రీనింగ్ పరీక్షలో సాధించిన ప్రతిభ ఆధారంగా అభ్యర్థులను పారదర్శకంగా ఎంపిక చేస్తారని తెలిపారు.

# యం వీడండి ఉన్నత స్థాయిలో నిలవండి సిఐ ఏన్.వి.రమణ

ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ పులివెందుల డీఎస్పీ మురళి నాయక్ సూచనలతో



**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని ఇంటర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన పులివెందుల రూరల్ సీఐ ఎన్.వి రమణ, లింగాల ఎస్సై అనిల్ కుమార్ సైబర్ నేరాలు ఇటీవలగా మహిళల పట్ల జరుగుతున్న సంఘటనలు చోటు చేసుకుంటున్న పరిణామాలపై అవగాహన కల్పించారు. ఇతరుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా వాట్సాప్ ఇన్స్టాగ్రామ్ లో పూర్తి అవగాహనతో కలిగి ఉండాలని, అపరిచితులతో చాటింగ్ చేయడం వారిని ఫాలో కావడం మంచిది కాదని సూచించారు. ఏదైనా అనుమానం కలిగితే వెంటనే పోలీసులకు గాని ఇంట్లో తల్లిదండ్రులకు కానీ తెలియజేయాలని ఏదైనా సమస్య ఉన్నప్పుడు ధైర్యంగా ఎదుర్కోవాలని పూర్తిగా విద్యార్థి దశలో మంచి అలవాట్లను ఏర్పరచుకొని ప్రథమ స్థానంలో ఉత్తీర్ణులై తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని అన్నారు. ఎవరైనా ఏదైనా ఇబ్బంది కలిగిస్తే వెంటనే దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేయాలన్నారు. ఇవాళ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని ఇవాళ మహిళలే అత్యధికంగా ప్రభుత్వ ఉద్యోగాల్లో మంచి ఉన్నత పదవులు రాణిస్తున్నారని గుర్తు చేశారు. క్రీడారంగంలో ప్రపంచం గర్వించదగ్గ క్రికెట్ రంగంలో రాణించి ప్రపంచ కప్ సాధించిన విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోవాలన్నారు. మహిళా ప్రపంచకప్ మన రాష్ట్రానికి మన జిల్లాకు చెందిన శ్రీ చరణి తనదైన శైలిలో కీలక పాత్ర పోషించి ప్రతిభ కనబరిచి ప్రపంచ కప్ గెలుచుకోవడంలో వెన్నెముకగా నిలిచిన విషయం అందరికీ తెలిసిందే అని ప్రతి ఒక్క మహిళ విద్యార్థిని ఆత్మస్థైర్యంతో ధైర్యంగా ముందుకు వెళ్లాలి విజయం సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ ఎన్ వి రమణ లింగాల ఎస్సై అనిల్ కుమార్ వారి సిబ్బంది పాల్గొన్నారు.

# కనీస వేతనాలు అమలు చేయాలి: ఆశాల పర్మినెంట్ కోసం ఉద్యమాలు

ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ నియోజకవర్గ నిర్మాణ మహాసభలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గుంటి వేణుగోపాల్




**కమలాపురం మేజర్‌న్యూస్:** ఆశాల సమస్యలపై పోరాటాలు అనేక మంది అధికారులకు, అధికార పార్టీ మంత్రులకు ఇచ్చిన వినతుల సందర్భంగా అధికారులు, మంత్రులు అంగీకరించిన ఆశాలకు సంబంధించిన అన్ని అంశాలపై జీవోలు విడుదల చేయాలని ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ కమలాపురం నియోజకవర్గనిర్మాణ మహాసభలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గుంటి వేణుగోపాల్ డిమాండ్ చేశారు. శుక్రవారం కమలాపురంలో నిర్వహించిన ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) నియోజకవర్గ మహాసభలో నియోజకవర్గంలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి 70 మంది ప్రతినిధులు హాజరయ్యారు. ఈ మహాసభలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గుంటి వేణుగోపాల్ మాట్లాడుతూ స్కీమ్ వర్కర్లైన ఆశా కార్మికుల సమస్యల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నామన్నారు. కనీస వేతనాలు అమలు, ఉద్యోగ భద్రత, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. నల్ల చట్టాలును వ్యతిరేకిస్తూ సాగిన రైతాంగ ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఆశా కార్యకర్తల సమస్యల పరిష్కారానికి ఆశా వర్కర్లు పోరాడాలని పిలుపునిచ్చారు. ఏఐటీయుసి నియోజకవర్గ కార్యదర్శి పి. చంద్రశేఖర్ మాట్లాడుతూ 20 ఏళ్లుగా ఆశా వర్కర్లు నేషనల్ హెల్త్ మిషన్లో అతి తక్కువ పారితోషికంతో మాతా, శిశు సంరక్షణకు పని చేస్తున్నారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అత్యవసర సేవలు అందించాలని ఆశాలపై ఒత్తిడి తీసుకురావడం సరికాదన్నారు. ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యు. మరియమ్మ,కే కల్పన మాట్లాడుతూ రాష్ట్రాలకు కనీస వేతనం 26వేలు చెల్లించాలని, భేటీ బచావో-బేటీ పడావో నినాదాలు ఇస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి ఆశా వర్కర్ల సమస్యలు పట్టవా అని ప్రశ్నించారు. వేతనాలు చాలకా కుటుంబ పోషణ భారమై ప్రైవేటు ఫైనాన్స్ లు పెద్ద అప్పులు తీసుకొని అప్పులు చెల్లించలేక ఆశాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధిక పని భారముతో మానసిక ఒత్తిడికి గురై అనారోగ్యం పాలై మరణిస్తున్నారని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఆశా కార్యకర్తలను పారిశుద్ధ కార్మికులుగా చూస్తున్నారని తెలిపారు. మహాసభ తీర్మానాలను ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదించటం జరిగినది. కనీస వేతనం 26,000 చెల్లించాలని, కార్మికులకు నష్టం చేకూర్చేలా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని, ఆశావర్కర్లకు జాతీయ సెలవులు, పండగ, వారాంతపు సెలవులు, క్యాజువల్ సెలవులు, మెడికల్ లీవులు ఇవ్వాలని, రాజకీయ నాయకుల జోక్యాన్ని తొలగించాలని, ఆశా వర్కర్లు సర్వీస్‌లో మరణిస్తే 10 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, దహన సంస్కారాలకు 20 వేలను ప్రభుత్వం ఇవ్వాలని, పనివారం తగ్గించాలని, ఏఎన్ఎం జీఎన్ఎం వంటి పర్మినెంట్ పోస్టుల నియామకాలలో శిక్షణ పొందిన ఆశా కార్యకర్తలకు ప్రాధాన్యత కల్పించాలని తీర్మానించారు. ఈ మహాసభలో ఆశా వర్కర్స్ యునియన్ జిల్లా అధ్యక్షురాలు మరియమ్మ వర్కింగ్ ప్రెసిడెంట్ శాంతమ్మ ఉపాధ్యక్షులు శోభారాణి వరలక్ష్మి అనసూయ కోశాధికారి అమ్ములు నాయకులు అనిత సుధారాణి మంజుల పద్మ వరలక్ష్మి అనసూయ ఈశ్వరి ప్రభావతి లక్ష్మి, ఏరియా కార్యదర్శి పి చంద్రశేఖర్, తదితరుల పాల్గొన్నారు.

## ప్రమోషన్ పై బదిలీ అవుతున్న ఎంపీడీవోను సన్మానించిన రవీంద్రారెడ్డి



**కాశి నాయన మేజర్‌న్యూస్ :** కాశి నాయన మండలం ఎంపీడీవో గా విధులు నిర్వహిస్తున్న మైతిలి ఏపీడిగా ప్రమోషన్ రావడంతో మైదుకూరుకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి నరసాపురం ఎంపీడీవో కార్యాలయంలో ఆమెను సన్మానించి అభినందనలు తెలిపారు.ఆయన మాట్లాడుతూ.. మండల అభివృద్ధి కోసం ఆమె ఎంతో కృషి చేశారన్నారు. మండలానికి చేసిన ఆమె సేవలను మరువలేమన్నారు. ఇలాంటి ప్రమోషన్లు మరెన్నో అందుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఆయనతోపాటు మండల టిడిపి నాయకులు పోలిరెడ్డి, కృష్ణారెడ్డి,రోషి రెడ్డి,డి.వి.సుబ్బారెడ్డి, విజయ్ రెడ్డి, రామసుబ్బారెడ్డి, పీరావలి, జయ కృష్ణారెడ్డి,కొండారెడ్డి, నర్సిరెడ్డి, రాయుడు, మహబూబ్ బాషా, జగదీశ్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## రైతు బాంధవుడికి ఘన సన్మానం



**పులివెందుల మేజర్‌న్యూస్:** అంకాలమ్మ గుడురు సచివాలయంలో పనిచేసే ఉద్యోగి మోసం చేసి పారిపోయిన ఘటనలో తీవ్రంగా నష్టపోయిన రైతుల పక్షాన నిలిచిన పులివెందుల టీడీపీ ఇన్‌ఛార్జ్ బీటెక్ రవి కీ మరియు వెంపల్లె టీడీపీ పరిశీలకుడు అజ్జుగుట్టు రఘునాథరెడ్డి కి నేడు ఘన సన్మానం జరిగింది. క్లిష్ట సమయంలో రైతులకు అండగా నిలబడి, తన సొంత నిధుల నుంచి ఏకంగా 15 లక్షలు రైతులకు అందించి, ఆయన వారి కుటుంబాలకు ధైర్యాన్ని ఇచ్చారు. న్యాయం చేసినందుకు కృతజ్ఞతగా, మోసపోయిన రైతులందరూ అంకాలమ్మ గుడురు టీడీపీ నాయకులు సాంబశివరెడ్డి, బాబు రెడ్డి గార్ల ఆధ్వర్యంలో ఏకమై పులివెందుల టీడీపీ కార్యాలయంలో బీటెక్ రవి కలిసి, శాలువాలతో సన్మానించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. రైతులకు ఆపదలో అండగా నిలిచి, భరోసా ఇచ్చిన బీటెక్ రవి కలిసి రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## అన్ క్లెయిమ్స్ ఆస్తులపై ప్రత్యేక శిబిరాలు

**కడప ప్రతినిధి – మేజర్‌న్యూస్ :** అక్టోబర్ నుండి డిసెంబర్ 2025 వరకు దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో నిర్వహించ బడుతున్న అన్ క్లెయిమ్స్ ఆస్తులపై ప్రత్యేక శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి తెలిపారు. శుక్రవారం జిల్లా సచివాలయం లోని పి జి ఆర్ ఎస్ హాల్ నందు జిల్లా కలెక్టర్,ఎల్ డి ఎం జనార్ధనం తో కలసి అన్ క్లెయిమ్స్ ఆస్తులపై ప్రత్యేక శిబిరాలకు సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మీ పాత బ్యాంక్ అకౌంట్ లో ఉన్న డబ్బు ను తిరిగి పొందడానికి ఆర్‌బిఐ సహాయ పడుతుందని తెలిపారు.

## నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం నూతన కమిటీ ఎన్నిక



**కడప టౌన్, మేజర్‌న్యూస్:**–ఆల్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం జిల్లా నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. బి. కాటమయ్యను జిల్లా అధ్యక్షులుగా, యం. గిరిధర్‌ను జిల్లా కార్యదర్శి గా ఎన్నుకున్నారు. అలాగే యన్ . వెంకట సుబ్బయ్య జిల్లా సహా అధ్యక్షులుగా, ఎస్. జానకి జిల్లా ఉపాధ్యక్షురాలు గా..బి. రామ సుబ్బయ్య జిల్లా ఉపాధ్యక్షులు గా ఎన్నుకున్నారు. ఏ. రామచంద్ర జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ గా,వి. విజయకుమారి నిజిల్లా జాయింట్ సెక్రటరీ గా ఎన్నుకున్నారు.కె. వై. నాగేష్ జిల్లా జాయింట్ సెక్రటరీ గా సి. సుబ్బిరెడ్డి జిల్లా కోశాధికారి గా ఎన్నుకున్నారు

## కోమన్నోతలలో ఎస్ఐ ఎన్ వి రమణ ఆధ్వర్యంలో పల్లెనిద్ర కార్యక్రమం



**లింగాల మేజర్ న్యూస్:**– లింగాల మండలంలోని కోమన్నోతల గ్రామంలో శుక్రవారం రాత్రి పులివెందుల రూరల్ సిఐ ఎన్ రమణ మాట్లాడుతూ ఎస్ పి సెల్ నచికేతన్ విశ్వనాథ్, ఐ.పీ.ఎస్ మరియు పులివెందుల డిఎస్పి మురళి నాయక్ సూచనల మేరకు ఈ పల్లెనిద్ర" కార్యక్రమం నిర్వహించినట్టు ఆయన అన్నారు. మీ గ్రామంలో అందరూ ఐక్యతగా ఉండి లక్షలకు దూరంగా ఉండి పొలం పనులు చేసుకుంటూ ఎంతో ఐక్యతగా ఉండాలని ఆయన ఆ గ్రామ ప్రజలకు వివరించారు. ఎప్పటికీ కక్షలకు గాని గొడవలు గాని ఇలాంటి వాటికి దూరంగా ఉండాలని కక్షలకు గొడవలకు పాల్పడితే కేసులు పెట్టి కోర్టులు చుట్టూ జరగాల్సి వస్తుంది ఇలాంటి వారికి దూరంగా ఉండాలని ఆయన ఆ గ్రామ ప్రజలకు వివరించారు. అలాగే ఈ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను తెలుసుకోవడం, వారికి ధైర్యం నింపడం మరియు ప్రభుత్వ పథకాలను వివరించడం వంటివి. ఈ కార్యక్రమంలో అధికారులు గ్రామాల్లో పర్యటించి, ప్రజలతో మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం అన్నారు. ఎస్సై అనిల్ కుమార్ మాట్లాడుతూ స్థానిక సమస్యలపై అవగాహన కల్పించడం, ప్రజలకు భరోసా ఇవ్వడం, భద్రతాపరమైన సూచనలు చేయడం. వంటివి ఈ కార్యక్రమం ద్వారా గ్రామ ప్రజలకు వివరించడం జరుగుతుందన్నారు. అలాగే గ్రామాల్లోని ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. ప్రభుత్వ పథకాల గురించి, చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం. అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజలతో నేరుగా మాట్లాడటానికి ఈ కార్యక్రమం ఒక వేదిక. భద్రతా సూచనలు: ప్రజలకు భద్రతకు సంబంధించిన సూచనలు ఇవ్వడం. సమాచార సేకరణ: గ్రామంలోని సమస్యలను అధికారులకు తెలియజేయడం.తాగునీటి సమస్యలు, విద్యుత్, రోడ్లు వంటి మౌలిక సదుపాయాల గురించి గ్రామ ప్రజలను అడిగి తెలుసుకోవడం. జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మండల స్థాయిలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు క్రీడ పోటీలు



బి కోడూర్ **మేజర్‌న్యూస్ :** కాశినాయన మండలంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు క్రికెట్ మరియు త్రో బాల్ పోటీలు నిర్వహిస్తున్నామని, మండల విద్యాశాఖ అధికారి, ఓ. నిర్మల మరియు షఫీ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉపాధ్యాయ క్రీడల కార్యక్రమం లో భాగంగా జెంట్స్ టీచర్స్ కు క్రికెట్, ఉమెన్ టీచర్స్ కు త్రోబాల్ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ,ఇందులో గెలుపొందిన వారిని డివిజనల్ స్థాయికి తీసుకెళ్తామని వారు తెలిపారు. కాబట్టి ఉపాధ్యాయులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ గురయ్య, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పురమిత్ర, వాట్సాప్ గవర్నెన్స్ పై ప్రజలకు అవగాహన కల్పించాలి

### మునిసిపల్ కమీషనర్ నరసింహారెడ్డి



బి.కోడూర్, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పురమిత్ర, వాట్సాప్ గవర్నెన్స్ పై ప్రజలకు అవగాహన కల్పించాలని శుక్రవారం మున్సిపల్ కార్యాలయము నందు సెక్రటరీలతో సమీక్ష సమావేశాన్ని మునిసిపల్ కమీషనర్ నరసింహారెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మున్సిపల్ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అవగాహన కల్పించాలని ఆయన సిబ్బందికి సూచించారు అదేవిధంగా మున్సిపల్ సిబ్బంది డోర్ టు డోర్ తిరిగి ఇంటి పన్నులకు సంబంధించిన డబ్బులు రాబట్టాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడా కూడా శానిటేషన్ సమస్య లేకుండా చూడాలని తెలిపారు.

అన్నీ రకాల పన్నులు వసూలు చేయాలని తెలిపారు.స్ట్రీట్ లైట్స్,వాటర్ సప్లై సిబ్బంది వార్డు లలో తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ట్రేడ్ లైసెన్స్ ప్రతి షాప్ కు తప్పక ఉండాలన్నారు. సిబ్బంది విధుల్లో అలసత్వం వహిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పని ఆయన హెచ్చరించారు.

## రాయచోటి వద్దు - కడప ముద్దు

కడప టౌన్, మేజర్ న్యూస్: సిద్దవటం, ఒంటిమిట్ట మండలాలను అన్నమయ్య జిల్లాలో కలపడం సరికాదని రాయలసీమ ఆటో యూనియన్ అసోసియేషన్ కార్మికులు శుక్రవారం 'రాయచోటి వద్దు – కడప ముద్దు' అని ప్లకార్డులతో నిరసన చేపట్టారు. 90 కిలోమీటర్ల దూరంలో ఉన్న జిల్లా కేంద్రంలో 2 మండలాలను కలపడం సమంజసం కాదన్నారు. విలీనం చేసే నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలన్నారు. అనంతరం సిద్దవటం తహశీల్దారుకు వినతి పత్రం ఇచ్చారు.

## సామాజిక విప్లవకారుడు జ్యోతిరావు పూలే

### ఆర్.సి.పి రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** కుల వివక్షత, అంటరానితనం, వెనుకబడిన బడుగు,బలహీన వర్గాల హక్కుల కోసం పోరాటం, అందరికీ చదువు కోసం అగ్ర వర్ణ కులాల వారితో పోరాటం చేసిన అక్షర యోధుడు, మహాత్మ జ్యోతిరావు పూలే అని, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి అన్నారు.జ్యోతిరావు పూలే 135 వ వర్ధంతి సందర్భంగా కడప పాత బస్టాండు కూడలిలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళిలు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని కుల వివక్షతను మట్టు పెట్టాలని, మహిళలకు విద్యా, ఉద్యోగ అవకాశాలు కల్పించి సమాజంలో పాతుకపోయినా అసమానతలను చెరిపేయాలని, సమాన హక్కులు సమాన విలువలు అందరికీ అందాలని, ఉద్యమించిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలేనని గుర్తు చేశారు స్వాతంత్రం వచ్చి ఇన్ని సంవత్సరాలైనా దేశంలో పూలే ఆశించినవి పాలకులు అమలు చేయలేదని, నేటికీ అసమానతలు, వివక్షత, అంటరానితనం, ఉన్నాయని, వీటే నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు ఉద్యమించాలని ఆయన కోరారు కార్యక్రమంలో ఆర్ సి పై నగర కార్యదర్శి వర్గ సభ్యులు మడగలం ప్రసాద్, రైతు నాయకులు ప్రతాపరెడ్డి, డిజిహెచ్పిఎస్ నాయకులు విజయ్ కుమార్, చిన్న సుబ్బయ్య పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం

### మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ నందు నాగమ్మ అనే గర్భిణి మహిళకు రక్తం తక్కువగా ఉండటంతో బి పాజిటివ్ రక్తం అత్య అవసరం కాగా వారు మేఐహెల్ప్‌యు ఫౌండేషన్ ఫౌండర్ మోరే లక్ష్మణ్ రావుని సంప్రదించగా వారు వెంటనే స్పందించి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యుడు జె.అశోక్ కుమార్ చేత బి పాజిటివ్ రక్తదానం చేయించారు. జె.అశోక్ కుమార్ ఇప్పటికీ 32 సార్లు రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రణయ్, మోరే లక్ష్మణ్ పాల్గొన్నారు. రక్త దాత అయినటువంటి అశోక్ కుమార్‌కి ధన్యవాదాలు తెలిపారు.